

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 01, ఏప్రిల్ 2026 16 పేజీలు




## బియ్యం పంపిణీకి సన్నద్ధం

వేసవి దృష్ట్యా కేంద్రప్రభుత్వం నిర్ణయం

మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

రేషన్ షాపులకు చేరిన బియ్యం నేటి నుంచి పంపిణీ ప్రారంభం

2లో

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: ఎండలు మండుతున్నాయి. ప్రస్తుతము ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్ కు చేరాయి. సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత తగ్గటం లేదు. మధ్యాహ్న సమయంలో ప్రయాణాలు సైతం మానుకుంటున్నారు. విధి నిర్వహణ నిమిత్తం కార్యాలయాలకు వెళ్లిన ఉద్యోగులు కార్యాలయాల్లోనే విధుల నిర్వహణలో మునిగి తేలుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాతే ఇంటి ముఖం పడుతున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీకి ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఏప్రిల్, మే, జూన్ మసాలాకు సంబంధించి బియ్యాన్ని ఒకేసారి అందించనున్నారు.



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

జిల్లాలో అక్రమ పేకాట దందా కొంత కాలంగా చాప కింద నీరులా పెద్ద ఎత్తున సాగుతోంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు, కొందరు బడా బాబుల అండతో జూదగాళ్లు బహిరంగంగా పేకాట సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి. పోలీసుల దాడులు జరుగుతున్నా.. ఆ దందా మాత్రం తగ్గకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఏటూరు నాగారం మండల కేంద్రంలో అధికార పార్టీ నాయకులు, బడా బాబులు పేకాటలో పట్టుబడిన ఘటన పెద్ద చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడం గమ నార్హం. అప్పట్లో చర్యలు తీసుకున్నట్లు ప్రకటించినా.. ఇప్పటికీ అదే తంతు కొనసాగుతుండటం అనేక అనుమానాలకు దారితీస్తుంది.

పేకాట పాపారాల జోరుకి



## ఖాకీ కళ్లెం..

ములుగులో పేకాట మాఫియా పై పోలీసుల పంజా

పోలీసుల దాడులు కొనసాగుతున్నా మారని పరిస్థితి

మూడు ముక్కలాటకు పొలిటికల్ రంగు అద్దుతున్నారా

పోలీసులకు చిక్కని పెద్దల ప్రొటెక్షన్‌పై ప్రజలలో అనుమానాలు

2లో




## గిరిజన గుండెల్లో జీసీసి గ్యాస్ సెగ...!

పలిమెల, మార్చి31, ప్రభాత వార్త

అమాయక గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా పుట్టుకొచ్చిన గిరిజన సహకార సంస్థ, నేడు పలిమెల మండలంలో వారి రక్తాన్ని పీల్చే జలగలా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. అడవిని నమ్ముకుని బతికే గిరిజన బిడ్డలకు అండగా ఉండాల్సిన అధికారులే, డెలివరీ బాయ్స్‌తో చేతులు కలిపి ఖిసిండికేట్‌ఖిగా మారి బహిరంగ దోపిడీకి తెరలేపారు. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి, ప్రతి గ్యాస్ సిలిండర్‌పై వందల రూపాయలు అదనంగా దండుకుంటూ అక్రమార్జనే ధ్యేయంగా సాగుతున్నారు.

గిరిజన సంస్థా..!

గిరిజనులను దోచుకునే సంస్థా...!?

రూ. 984 సిలిండర్‌ను

రూ. 1080 వసూలు..!

పలిమెలలో గ్యాస్ గద్దల అరాచకం..?

సందేశం సాక్షిగా సుమారు వంద రూపాయల దోపిడీ..!?

అమాయకత్వమే పెట్టుబడిగా నిలువు దోపిడీ...

ఆన్‌లైన్ కడితే అంటరానితనమా...?

గిరిజన సంస్థ.. గిరిజనులకే శాపం...!

డివిజనల్ మేనేజర్ తెలియదు అనే పల్లవి...!

2లో



మహాలక్ష్మీ పథకంతో

2లో

## రూ. 10 వేల కోట్లు ఆదా

వరంగల్ సిటి మార్చి31 ప్రభాతవార్త తెలంగాణలో మార్చి 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి, సుమారు రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉచిత పథకంతో రూ.290 కోట్ల ప్రయాణాలు

రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు.. అత్యధికంగా ప్రయాణాలు చేసిన మహిళలకు సత్కారం

## పేకాట పాపారాల జోరుకి
# ఖాకీ కళ్లెం..

**ములుగులో పేకాట మాఫియా పై పోలీసుల పంజా**
**పోలీసుల దాడులు కొనసాగుతున్నా మారని పరిస్థితి**
**మూడు ముక్కలాటకు పొలిటికల్ రంగు అద్దుతున్నారా**
**పోలీసులకు చిక్కని పెద్దల ప్రొటెక్షన్‌పై ప్రజలలో అనుమానాలు**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త** జిల్లాలో అక్రమ పేకాట దందా కొంతకాలంగా చాప కింద నీరులా పెద్ద ఎత్తున సాగుతోంది. అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు, కొందరు బడా బాబుల అండతో జూదగాళ్లు బహిరంగంగా పేకాట సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసుల దాడులు జరుగుతున్నా.. ఆ దందా మాత్రం తగ్గకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో అధికార పార్టీ నాయకులు, బడాబాబులు పేకాటలో పట్టుబడిన ఘటన పెద్ద చర్చనీయాంశమైంది. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడం గమనార్హం. అప్పట్లో చర్యలు తీసుకున్నట్లు ప్రకటించినా.. ఇప్పటికీ అదే తంతు కొనసాగుతుండటం అనేక అనుమానాలకు దారితీస్తుంది. పేకాట స్థావరంపై పై పోలీసుల పంజా. ములుగు మండలం పత్తిపల్లి గ్రామంలో పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఎస్సై యు. ఉపేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో రూ.10,000 నగదు, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇలాంటి చిన్న కేసులు బయటకు వస్తున్నా.. అసలు పెద్ద స్థాయి దందా మాత్రం యథాతథంగా కొనసాగుతోందన్న విమర్శలు ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి. రాజకీయ అండ లేకుండా ఇంత పెద్ద స్థాయిలో పేకాట దందా సాగదన్న అభిప్రాయం స్థానికంగా బలపడుతోంది. అధికార యంత్రాంగం నిజంగా కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ అక్రమ దందాకు చెక్ పడుతుందని ప్రజలు కోరుతున్నారు. పోలీసులు హెచ్చరికలు పెడచెవిన పెడుతున్న జూదగాళ్లు. పోలీసులు మాత్రం జిల్లాలో ఎక్కడైనా పేకాట నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కానీ, ఆ హెచ్చరికలు పేకాట పాపారావులు లైట్ తీసుకుంటున్నారని తెలుస్తోంది. పోలీసుల తనిఖీలలో చిన్న చేపలే చిక్కుతున్నాయని, పెద్ద తిమింగలాలు జారిపోతున్నాయనే గుసగుసలు కూడా ఉన్నాయి. జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా పెంచితే నిత్యం మూడు ముక్కలాటలలో మునిగి తేలుతున్న పెద్ద తలకాయలు చిక్కే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.



# బియ్యం పంపిణీకి సన్నద్ధం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏప్రిల్ నెల పూర్తిగా బియ్యం పంపిణీ చేసేందుకు చౌక ధరల దుకాణాల డీలర్లు సిద్ధమవుతున్నారు. ఒక నెల బియ్యం ఇవ్వడానికి 15 రోజులు సమయం తీసుకుంటున్నారు. ప్రస్తుతం మూడు నెలల బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా ఏప్రిల్ 1న ప్రారంభించి 30వ తేదీ వరకు ఇవ్వనున్నారు. మూడు మాసాలకు సంబంధించి ఒక్కో యూనిట్ కు 18 కిలోల చొప్పున బియ్యం ఇవ్వనున్నారు. బియ్యము ఇప్పటికే గోడౌన్స్ నుండి చౌక ధరల దుకాణాలకు చేరాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కొత్త కార్డులు పొందేవారు బియ్యం తీసుకునేందుకు జూలై నెల వరకు ఆగక తప్పదు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన అనంతరం రేషన్ కార్డుల సంఖ్య పెరిగింది. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా ప్రభుత్వము పేర్కొనడంతో అర్హులంతా రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకొని పొందుతున్నారు. ఈ క్రమంలోనే యూనిట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. సన్న బియ్యం వినియోగం కూడా అధికమైంది. మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి ఇస్తుండడంతో కొత్తగా రేషన్ కార్డులు పొందినవారు కొంత సమయం వేచి చూడక తప్పడం లేదు. సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన లభించింది. దొడ్డు బియ్యం సరఫరా చేసినప్పుడు తప్పుదారి పట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దొడ్డు బియ్యాన్ని రద్దుచేసి సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టింది రాష్ట్ర ప్రభుత్వం. సన్న బియ్యం మాత్రం ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడంతో ఎక్కడ కూడా సమస్యలు ఉత్పన్నం కావడం లేదు.

మహబూబాబాద్ జిల్లాలో అన్ని మండలాలు రేషన్ కార్డుదారుల వివరాలు:

| మండలాలు: | కార్డులు: | లబ్ధిదారులు: | రేషన్ బియ్యం:(టన్నులు) |
|---|---|---|---|
| 1.బయ్యారం | 16352 | 46035 | 894.522 |
| 2.చిన్నగూడూరు | 5785 | 16902 | 322.437 |
| 3.దంతాలపల్లి | 11220 | 34714 | 658.341 |
| 4.డోర్నకల్ | 19511 | 56159 | 1071.858 |
| 5.గంగారం | 3827 | 11488 | 223.866 |
| 6.గార్ల | 12816 | 36012 | 692.964 |
| 7.గూడూరు | 20612 | 60748 | 1178.553 |
| 8.కేసముద్రం | 25342 | 74689 | 1423.812 |
| 9.కొత్తగూడ | 10031 | 28768 | 564.366 |
| 10.కురవి | 24183 | 71205 | 1356.402 |
| 11.మహబూబాబాద్ | 36861 | 112909 | 2153.682 |
| 12.మరిపెడ | 25213 | 74881 | 1426.974 |
| 13.నర్సింహులపేట | 10571 | 30755 | 582.021 |
| 14.నెల్లికుదురు | 20053 | 59400 | 1132.359 |
| 15.పెద్దవంగర | 10180 | 30500 | 582.315 |
| 16.తొర్రూరు | 25417 | 77283 | 1469.889 |
| మొత్తం: | 277973 | 822548 | 15734.36 |

మొత్తం జిల్లా వ్యాప్తంగా 277973కార్డులకు గాను లబ్ధిదారులు 822548 మందికి గాను 15734.36మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయనున్నారు.

# గిరిజన గుండెల్లో జీసీసి గ్యాస్ సెగ...!

**గిరిజన సంస్థా..! గిరిజనులను దోచుకునే సంస్థా...!?**
**రూ. 984 సిలిండర్ ను రూ. 1080 వసూలు..!**
**పలిమెలలో గ్యాస్ గద్దల అరాచకం..?**
**సందేశం సాక్షిగా సుమారు వంద రూపాయల దోపిడీ..!?**
**అమాయకత్వమే పెట్టుబడిగా నిలువు దోపిడీ...**
**ఆన్‌లైన్ కడితే అంటరానితనమా...?**
**గిరిజన సంస్థ.. గిరిజనులకే శాపం...!**
**డివిజినల్ మేనేజర్ తెలియదు అనే పల్లవి...!**

**పలిమెల, మార్చి31, ప్రభాత వార్త** అమాయక గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా పుట్టుకొచ్చిన గిరిజన సహకార సంస్థ, నేడు పలిమెల మండలంలో వారి రక్తాన్ని పీల్చే జలగలా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడవిని నమ్ముకుని బతికే గిరిజన బిడ్డలకు అండగా ఉండాల్సిన అధికారులే, డెలివరీ బాయ్స్‌తో చేతులు కలిపి ఖిసిండికేట్‌ఖిగా మారి బహిరంగ దోపిడీకి తెరలేపారు. ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలేసి, ప్రతి గ్యాస్ సిలిండర్‌పై వందల రూపాయలు అదనంగా దండుకుంటూ అక్రమార్జనే ధ్యేయంగా సాగుతున్నారు.

**అమాయకత్వమే పెట్టుబడిగా నిలువు దోపిడీ.....**

పలిమెల వంటి మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజల అమాయకత్వాన్ని అక్రమార్కులు పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం గ్యాస్ బుక్ చేసుకుంటే రూ. 984 కట్టాలని ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. కానీ, క్షేత్రస్థాయిలో డెలివరీ బాయ్స్ మాత్రం తమకంటూ సొంత చట్టాలను ఏర్పాటు చేసుకున్నారు. గ్యాస్ గోదాము వద్దకు వెళ్లి తీసుకుంటే రూ. 1030, గ్రామానికి వచ్చి ఇస్తే రూ. 1080 చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. "ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు?" అని ఎవరైనా ధైర్యం చేసి అడిగితే, "అయితే గ్యాస్ బంద ఇవ్వం.. ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారు.

**ఆన్‌లైన్ కడితే అంటరానితనమా?......**

డిజిటల్ చెల్లింపులు చేయమని ప్రభుత్వం మొత్తుకుంటుంటే, ఇక్కడి సిబ్బంది మాత్రం ఆన్‌లైన్‌లో డబ్బులు కడితే చుక్కలు చూపిస్తున్నారు. "మా ఖాతాలో జమ కాలేదు.. మాకు సంబంధం లేదు" అంటూ సిలిండర్లు ఇవ్వకుండా వేధిస్తున్నారు. అడిగితే రశీదులు ఇవ్వరు, పోనీ కార్యాలయానికి వెళ్తే అక్కడ సరైన సమాధానం ఉండదు. ఈ వ్యవస్థీకృత దోపిడీ వెనుక ఎవరి హస్తం ఉందో విచారణ జరగాల్సి ఉంది.

**గిరిజన సంస్థ.. గిరిజనులకే శాపం!.....**

గిరిజనుల సంక్షేమం కోసం పని చేయాల్సిన సంస్థే వారిని దోచుకోవడం అత్యంత దారుణం. పాలకులు మారుతున్నా, పథకాలు వస్తున్నా.. పలిమెల గిరిజనుల తలరాత మాత్రం మారడం లేదు. అధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతి వెరసి సామాన్య గిరిజనుడు బలిపశువు అవుతున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్ర మత్తు వదిలి, పలిమెల మండలంలో జరుగుతున్న ఈ గ్యాస్ అక్రమాలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**డివిజినల్ మేనేజర్ తెలియదు అనే పల్లవి!.....**




డివిజినల్ మేనేజర్ వానిని వివరణ కోరగా, "నా దృష్టికి రాలేదు.. ఆధారాలు ఇస్తే చర్యలు తీసుకుంటాం" అంటూ కంటితుడుపు సమాధానం ఇవ్వడం గమనార్హం. సామాన్యులు ఫిర్యాదు చేయలేరన్న ధీమానా? లేక అంతా తెలిసి కూడా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పలిమెల మండలంలో జరుగుతున్న ఈ బహిరంగ దోపిడీపై ఉన్నత స్థాయి విచారణ జరగాలి. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలి. వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసిన ప్రతి పైసాను వెనక్కి ఇప్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# మహాలక్ష్మీ పథకంతో రూ. 10 వేల కోట్లు ఆదా

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ఉచిత పథకంతో రూ.290 కోట్ల ప్రయాణాలు**
**రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు..**
**అత్యధికంగా ప్రయాణాలు చేసిన మహిళలకు సత్కారం**

**వరంగల్ సిటీ మార్చి31 ప్రభాతవార్త** తెలంగాణ లో మార్చి 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి, సుమారు రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదతో కలిసి మేయర్ హాజరైనారు. మహాలక్ష్మీ పథకం చారిత్రక మైలురాయి. మేయర్‌నగరం మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం చారిత్రక మైలురాయి గా నిలుస్తుందని అన్నారు. మార్చి నెల మహిళల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో 6కోట్ల ప్రయాణాలతో 270 కోట్లు ఆదా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మహాలక్ష్మీ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా కావడం ఒక విశేషమని అన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 6 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై రూ.270 కోట్ల ఆదా సాధించామని తెలిపారు. ఈ పథకం పట్ల మహిళల్లో పెరుగుతున్న స్పందనను టికెట్ల వినియోగం స్పష్టంగా చూపుతోం దని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో గీసుగొండ,సంగెం మండలాలకు ఒక్కో ఎలక్ట్రిక్ బస్సును కేటాయించి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదనంగా రూ.200 కోట్ల వ్యయంతో ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆధునిక ఛార్జింగ్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అనంతరం అత్యధికంగా బస్సు ప్రయాణాలు చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళలను కలెక్టర్, మేయర్ లు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్, డీఆర్ఓ విజయలక్ష్మీ, డీఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బోడమాణిక్యంతండాలో ఉద్రిక్తత పరిస్థితులు

### -హైదరాబాద్‌లో తల్లికుమారుల ఆత్మహత్య
### -తండాలోని భర్త ఇంటికి నిప్పు
### -తండాలో అలుముకున్న విషాదచాయలు
### -పోలీసుల పటిష్ట బందోబస్తు

చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త

పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగించే మండలంలోని బోడమాణిక్యంతండా హైదరాబాద్‌లో జరిగిన ఆత్మహత్య ఘటనల నేపథ్యంలో ఒక్కసారిగా



ఉలిక్కపడింది. తల్లి కుమారుల మరణంతో భర్త ఇంటికి నిప్పంటించగా తండాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పదహారు చింతల్‌తండా గ్రామానికి చెందిన బానోతు భద్రి జేక్యల కూతురు



స్రవంతిని(28) బోడమాణిక్యంతండాకు చెందిన ప్రవీణ్‌కు ఇచ్చి గత 13 సంవత్సరాల క్రితం



వివాహం జరిపించారు. పెళ్లి కాగానే బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి వెళ్లాడన్నారు. అక్కడే ప్రవీణ్ కారు డ్రైవర్‌గా



పనిచేస్తుండగా స్రవంతి షాపులో పనిచేస్తూ జీవనం సాగించేవారన్నారు. వీరికి కార్తిక్(12), కౌషిక్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. సాఫీగా సాగుతున్న వీరి దాంపత్య జీవితంలో కుటుంబ కలహాలు వచ్చాయన్నారు. గత సంవత్సరం క్రితం మండలంలోని గ్రామానికి చెందిన యువతిని నమ్మించి ప్రవీణ్ పెళ్లి చేసుకున్నాడన్నారు. దీంతో ఆ కుటుంబంలో తరుచు గొడవలు వచ్చాయన్నారు. అనంతరం



స్రవంతి కుమారులను తీసుకొని తిరిగి తండాకు వచ్చిందన్నారు. స్థానికంగా పెద్దమనుషులు పంచాయతీ నిర్వహించి ఇరువురికి సర్దిచెప్పారన్నారు. అనంతరం పిల్లలను తీసుకొని కూకట్‌పల్లికి వెళ్లిందన్నారు.

**-ఉరివేసుకొని ఆత్మహత్య....**

కాగా కూకుట్‌పల్లిలో ఉన్న స్రవంతి తన ఇద్దరు కుమారులతో కలిసి ఉరివేసుకొని చనిపోవడం కలకలాన్ని రేపింది. కలహాలు విడిచి అన్యూన్యంగా ఉంటారన్న క్రమంలో ఈ ఘటన తీవ్రంగా కలిచివేసింది. అల్లారు ముద్దుగా బడికి వెళ్లి చదువుకోవాల్సిన ఇద్దరు కుమారులు చనిపోవడంతో తండాలో విషాదఛాయలు అలముకున్నాయి. భర్తతో విభేధాలతోనే ఇలా జరిగి ఉండవచ్చు అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**-భర్త ఇంటికి నిప్పు...**



కాగా తన కుమార్తె స్రవంతి ఆమె ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు బందువులు, తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. అదే క్రమంలో క్షణికావేశంతో బోడమాణిక్యతండాలోని ప్రవీణ్ ఇంటికి నిప్పంటించారు. దీంతో తండాలో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. చూస్తుండగానే ఇల్లు మంటల్లో కాలిపోయింది. అప్పటికే విషయం తెలుసుకున్న నర్సంపేట ఏసీపీ రవీందర్‌రడ్డి, సీఐ శ్రీనివాస్ స్థానిక ఎస్ఐ రాజేష్‌రెడ్డి



ఆధ్వర్యంలో పోలీసు బలగాలు తండాకు చేరుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గ్రామ గ్రామాన పక్కా రోడ్ల ఏర్పాటు ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన పక్కా రోడ్లు ఏర్పాటు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో సర్పంచ్ అబ్బుర బోయిన లలిత సురేష్ అధ్యక్షతన సీసీ రోడ్డు పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రజలకు కనీస వసతులు కల్పించడంతోపాటు సంక్షేమ పథకాలను నిర్విరామంగా అందించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని ఇందులో భాగంగానే కొండాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుండి అంతర్గత రోడ్ల కొరకు సిసి రోడ్లు మంజూరు కాగా ఆ రోడ్లను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల్ అశోక్ ప్రధాన కార్యదర్శి



మాలోతు మోహన్ మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి సీనియర్ నాయకులు జిల్లా మునేందర్. కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఏడాకుల సంపత్ రెడ్డి నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్ స్థానిక ఉపసర్పంచ్ వెంకన్న.గ్రామ కమిటీ అధ్యక్షులు కొండా వెంకటనారాయణ. నాయకులు పోగుల కుమారస్వామి.రమణ. సదయ్య.రాజు. కల్తీ సాంబయ్య. కొమరారెడ్డి. శ్రావణ్.నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ముచింపుల గ్రామంలో మండలంలోని ముచ్చుపుల గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుండి మంజూరు అయిన సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ ఇస్తారి శేఖర్ గౌడ్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చిట్యాల.తిరుపతిరెడ్డి. మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మునేందర్ జెట్టి రామ్మూర్తి మాలోతి చరణ్ సింగ్ జంగిల్ మోహన్ రంగ దాస రమేష్ పోగుల కుమారస్వామి వైనాల ప్రవీణ్ గ్రామ అధ్యక్షుడు ఇంద్రసేన శ్రీకాంత్ కక్కెర్ల సమ్మయ్య సాంబయ్య.కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..




## గుడుంబ అమ్మితే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, మార్చి 31, ప్రభాతవార్త



గుడుంబాను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో నర్సంపేట మండలం బానోజిపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం వెనుకకు తిప్పుతుండగా పోలీసులు ఆపారన్నారు. అతను పది లీటర్ల గుడుంబాను బ్యాగులో పెట్టుకొని రేబల్లె క్రాస్‌రోడ్డు వద్ద సారాయి అమ్ముదామని వెళుతున్నారని చెప్పారన్నారు. వెంటనే పది లీటర్ల సారాయి ప్యాకెట్లను పట్టుకున్నారన్నారు. వ్యక్తిని పట్టుకొని పోలీస్టేషన్‌కు తరలించారన్నారు. కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నామన్నారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు



నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త

నెక్కొండ మండలం దేవుని తండా లోనూతనంగా వేసిన బొడ్రాయి దుర్గమ్మ పండుగలో నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి కొనిజెటి బిక్షపతి, దేవుని తండా సర్పంచ్ వాగ్య నాయక్, దీక్షకుంట కాంగ్రెస్ నాయకులు మెరుగు కుమారస్వామి, పులి నవీన్, రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని మహబూబ్‌నాయక్ తండా కీ చెందిన రెడ్లవాడ మాజీ ఎంపీటీసీ మాలోత్ రవి తల్లి మాలోత్ లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి పార్ధివాదేహానికి టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్‌లు పూలమాల వేసి నివాళ్లరినపంచారు. వీరితో పాటు పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వెంకట్ రాం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

దుగ్గొండి, మార్చి 31, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన తాళ్ల సతీష్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందారు. మంగళవారం పిఆర్ ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్ మనోధైర్యం కల్పించారు. మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం చాలా గొప్పదన్నారు. ముదిరాజ్‌లు ఏకమై ఆత్మ స్థయిర్యాన్ని పెంపొందించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జటబోయిన రాజేందర్‌ముదిరాజ్, నాయకులు ఒరుగంటి తిరుపతి, పెసరు రాజన్న, ఒరుగంటి అశోక్, పీ.రాజు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా పౌరహక్కుల దినోత్సవం

**టేకుమట్ల మార్చి 31 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండలంలోని ఏం పేదు గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచి ఇ సంపల్లి హారిక ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవిన్ ఇన్స్పెక్టర్ సంతోష్ హాజరై మాట్లాడుతూ. బలహీన వర్గాల వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. సామాజిక సమానత్వం, అంటరానితనం వంటి సామాజిక రుగ్మ తలను రూపుమాపాలని, అందరూ సమానత్వంతో మెదలాలని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి సంక్షేమల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చెప్పడం జరిగింది. గ్రామ సర్పంచి హారిక మాట్లాడుతూ.పౌరులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుతెరిగి సమాన అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సాయి చరణ్, ఉప సర్పంచ్ నేరెళ్ల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇసంపల్లి పోశాలు, మాజీ సర్పంచులు కొలిపాక రాజయ్యా, నరసయ్యా, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్యా, రికార్డు అసిస్టెంట్ పృథ్వీరాజ్, జిపిఓ పరమేశ్వర్, దుగ్యాల రమేష్, కొత్తపెల్లి రాములు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నుండి రక్షించుకోవాలి

**టేకుమట్ల మార్చి 31 ప్రభాతవార్త:**

పశువులను గాలికుంటు వ్యాధి నుండి రక్షి ంచుకోవాలని. మంగళవారం సోమనపల్లి గ్రామ సర్పంచి రామ ఉమా దేవేందర్ ఉన్నారు. సోమనపల్లి గ్రామంలో పశు వైద్యాధికారి వివేక్ కుమార్ ఆధ్వర్యంలో 65 తెల్ల పశువులకు, 38 నల్ల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందన్నారు. అనంతరం పశువైద్యాధికారి వివేక్ మాట్లాడుతూ. మూడు నెలలు దాటిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. గాలికుంటు నివారణ టీకాలు వేయించినట్లయితే రాబోయే వర్షాకాలంలో పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా నివారించుకోవచ్చని అన్నారు. పశువులను ప్రతిరోజు క్లుప్తంగా పరిశీలించి వ్యాధుల బారిన పడిన పశువులను తక్షణమే గుర్తించి సంబంధిత పశువైద్యులచే చికిత్స చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండలం పశు ఆరోగ్య ఉపకేంద్రం పశుసంపాద నాయకులు దాసరి శంకర్, గోపాల మిత్రులు కుమార్, రాజేందర్, పశుమిత్ర వనిత, పాడి రైతులు చిక్కుల చుక్కయ్యా, చిక్కుల సదయ్యా, బుచ్చయ్యా, రాజేందర్, రాజమల్లు, చిన్న రాజయ్యా, రఘున్నయ్యా, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సూర్య ఘర్ పథకాన్ని అమలు చేయాలి

## -ఎస్ఈకి వినతి పత్రం అందజేసిన సర్పంచ్ సడవలి

**కాటారం, మార్చి 31, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ కనెక్షన్లు మంజూరు చేయాలని కాటారం సర్పంచ్ పంతకాని సడవలి కోరారు. ఈ మేరకు మంగళవారం భూపాలపల్లిలోని ట్రాన్స్ కో సూపరింటెండెంట్ ఇంజనీర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకానికి కాటారం గ్రామ పంచాయతీ ఎంపికైనప్పటికీ, దాని పరిధిలోని గారేపల్లి ఆవాస ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం సరికాదన్నారు. కాటారం మరియు గారేపల్లి గ్రామాల్లో నివసించే పేద ప్రజలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని, అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఈ రెండు ప్రాంతాల్లోని అర్హులందరికీ సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లోని పేద కుటుంబాలకు విద్యుత్ భార తప్పించేలా, పర్యావరణ హితమైన సౌర శక్తిని అందించే ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

# కాటారం గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలని ఆదేశం

## కాటారం తహసీల్దార్ నాగరాజు

**కాటారం, మార్చి 31, ప్రభాతవార్త**



కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల (ఎంజేపీ) బాలుర పాఠశాలను మంగళవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ (వంటగది), స్టోర్ రూమ్ మరియు డైనింగ్ హాల్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు.తాగునీరు మరియు పరిశుభ్రత: పాఠశాలలోని ఆర్ఓ ప్లాంట్‌ను పరిశీలించి, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు హాస్టల్ మరియు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. తనిఖీలో భాగంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన మరియు భోజన వసతులపై ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఇతర సిబ్బందితో సమావేశమై, నిర్వహణలో ఎటువంటి నిరక్ష ్యం వహించకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని వసతులు సక్రమంగా అందేలా చూడాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీకి సంబంధించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించినట్లు తనిఖీ అధికారి పేర్కొన్నారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చల్ల నారాయణరెడ్డి నియామకం

**కాటారం, మార్చి 31, ప్రభాతవార్త**



కాటారం గడ్డపై సామాన్యుల పక్షాన నిలబడి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే నాయకుడు చల్ల నారాయణరెడ్డికి భారతీయ జనతా పార్టీలో కీలక పదవి వరించింది. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం, నారాయణరెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.సుదీర్ఘ కాలంగా ప్రజల మధ్య ఉంటూ, నియోజకవర్గ సమస్యలపై గళమెత్తడమే కాకుండా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. చల్ల నారాయణరెడ్డి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజల పక్షాన పోరాడే నారాయణ రెడ్డికి ఈ పదవి దక్కడం మా అందరికీ గర్వకారణమన్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం అని పలువురు కార్యకర్తలు ఆకాంక్షి ంచారు.ఈ పదవిని అప్పగించిన పార్టీ అగ్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తనకు ఇచ్చిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని చల్ల నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# జీలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు

## చిన్నారులకు యూనిఫాంలు

## పంపిణీ చేసిన సర్పంచ్ కొడిప రాజు

**మహాముత్తారం, మార్చి 31, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల పరిధిలోని జీలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన మరియు యూనిఫాం పంపిణీ కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీలపల్లి గ్రామ సర్పంచ్ కొడిప రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొడిప రాజు మాట్లాడుతూ.. చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అక్షరాభ్యాస వయస్సు వచ్చిన పిల్లలకు ఓనమాలు దిద్దించి, చిన్నారి పిల్లలకు అన్నప్రాసన చేశారు. అదేవిధంగా కేంద్రంలోని విద్యార్థులకు నూతన యూనిఫాంలను పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయా సిబ్బంది, వార్డు సభ్యులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థాన డైరెక్టర్లకు ఘన సన్మానం

**మహాదేవపూర్, మార్చి 31, ప్రభాతవార్త**



శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా నూతనంగా ఎన్నికైన దొడ్ల అశోక్ మరియు కుంభం పద్మలకు మంగళవారం ఘన సత్కారం జరిగింది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్ స్వగృహంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నూతన డైరెక్టర్లను శాలువాలతో సత్కరించి, హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన దొడ్ల అశోక్ మరియు కుంభం పద్మలు దేవస్థాన అభివృద్ధికి కృషి చేసి, భక్తులకు మెరుగైన సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి నియామకం ఈ ప్రాంతానికి గౌరవకరమైనదని పేర్కొన్నారు. నాయకులు నూతన డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం అశోక్, అంబట్‌పల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కోట సమ్మయ్యా, వెన్నెపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాజ్, సీనియర్ నాయకులు మోతె సాంబయ్యా, పర్శవేణి లచ్చయ్యా యాదవ్, మధు నేత గోగుల తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం భరోసా

**- మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి**

**జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :**

మహాలక్ష్మీపథకం ద్వారా మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు ఎంతగానో ఉపయోగపడుతుందని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి అన్నారు. మంగళవారం జనగామలో ఆర్టీసీబస్టాండ్ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలో 290కోట్ల మంది ఉచిత బస్సు ప్రయాణంతో రూ.10వేలకోట్ల ఆదా చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చైర్‌పర్సన్ బాలమణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం అమలుతో మహిళలకు ఆర్థికఆసరా కలిగిందన్నారు. ఈపథకం ద్వారా ఇప్పటి వరకు 290కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, పేషెంట్లు, విద్యార్థులు ఇతరులు కలిసి ఇప్పటి వరకు రూ.10వేల కోట్ల రూపాయలమేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఆర్టీసీబస్సు ప్రయాణంతో ప్రతీఒక్కరు సురక్షితంగా ప్రయాణించారని, ప్రతీఒక్క



ప్రయాణీకులకు సౌకర్యవంతంతో పాటు భద్రత కల్పిస్తుందని తెలిపారు. మహిళల పొదుపువల్ల వారి కుటుంబాలు బాగుపడుతాయని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితిగతులు మెరుగుపడుతాయని తెలిపారు. మార్కెట్ కమిటీచైర్మన్ శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థికభద్రతకు పునాది వేస్తుందని తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఓ వసంత, ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.స్వాతి మాట్లాడుతూ ఉచితబస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన సువర్ణ అవకావశం అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాలకోసం ప్రయాణించే మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహాలక్ష్మీపథకం అమలు వల్ల మహిళలందరు సుమారు 10వేల కోట్లరూపాయలను పొదుపు చేసినట్లే అన్నారు. బస్సు చార్జీల ఆదాకుటుంబంలోని విద్య, వైద్యంతోపాటు తదితర అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని చెప్పారు. జనగామ జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 3కోట్ల 24లక్షల మంది ఉచిత ప్రయాణం చేశారని తద్వారా సుమారు రూ.160 కోట్ల రూపాయలు మహిళలు ఆదా చేసుకున్నారని, జనగామ డిపోలో సుమారు 115బస్సు ఉన్నాయని, ఇంకా పెంచుటకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ కార్యక్రమ సందర్భంగా మహాలక్ష్మీపథకం లబ్ధిదారులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆర్టీసి డిపో పర్యవేక్షకులు యాదమణిరావు, 14వార్డు కౌన్సిలర్ తిరువెల్లా అండాలు, మెప్మా పిడి హర్షవర్ధన్, స్వయం సహాయక సంఘాల గ్రూపు సభ్యులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ - సఖీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

**జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :**

జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామపరిధిలోగల ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, మధ్యాహ్నభోజనం అమలువంటి అంశాలను పర్యవేక్షించారు.అలాగే కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా మాట్లాడి, వారి చదువుస్థాయి, పాఠ్యాంశాలపై అవగాహన గురించి పలుప్రశ్నలు వేసి పరీక్షించారు.అనంతరం జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయతీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ



నేపథ్యంలో కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. జిల్లా కేంద్రంలో గల సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేపట్టారు.ఈ క్రమంలో సఖి కేంద్రంలో బాధిత మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలపై కలెక్టర్ ఆరాతీశారు.సేవలు సమయానికి, సమర్థవంతంగా అందుతున్నాయా? సఖికేంద్రానికి ఎలాంటి కేసులు వస్తున్నాయా..? వచ్చిన కేసులకు ఎలా కౌన్సిలింగ్ ఇస్తున్నారని సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సఖి కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.మహిళలకు అందిస్తున్న కౌన్సెలింగ్, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించే విధంగా సిబ్బంది పని చేయాలని తెలిపారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వనదర్శిని



**బచ్చన్నపేట, వర్చి 31 ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ, అడవుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనదర్శిని కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలం పడమటికేశవాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగపురి రిజర్వ్ ఫారెస్ట్‌ను సందర్శించారు. మన్‌సాన్‌పల్లి గ్రామపరిధిలోని అటవీ ప్రాంతంలో జరిగిన ఈ పర్యటనలో అటవీశాఖ అధికారులు ఎఫ్ఎస్‌వో రవీందర్‌రెడ్డి, ఎఫ్‌బివో ధర్మరాజ్ విద్యార్థులకు అడవులవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అటవీశాఖ చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, మొక్కలపెంపకం, వన్యప్రాణుల రక్షణ గురించి వారు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అడవులను కాపాడుకోవడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. అటవీ శాఖ, ప్రభుత్వ పాఠశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మన్‌సాన్‌పల్లి సర్పంచ్ సందీప్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.విజయ, ఉపాధ్యాయులు సరిత, శ్వేత, తిరుపతిరెడ్డి, యాదగిరి, నరేందర్, స్వరాజ్ విద్యార్థులు పాల్గొన్నారు. వనదర్శిని వంటి కార్యక్రమాల ద్వారా ప్రకృతిపట్ల విద్యార్థుల్లో మక్కువ పెరుగుతుందని, ఈ అవకాశం కల్పించిన అటవీశాఖ అధికారులకు పాఠశాల బృందం ధన్యవాదాలు తెలిపింది.

## పోచన్నపేటలో బడిబాట

**బచ్చన్నపేట, వర్చి 31 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకుగాను బడిబయట ఉన్న పిల్లలను చేర్పించేందుకు ఆచార్య జయశంకర్ బడిబాట. కార్యక్రమం ద్వారా బడి మానేసిన లేదా బడికిరాని బడీఈడు పిల్లలను గుర్తించి ఐదేళ్లు నిండిన పిల్లలను 1వ తరగతిలో ఇతర తరగతుల్లో చేర్పించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్ ఫీరోజ్‌తో కలిసి కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.అమృత మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి బడిలో చేర్పించడానికి ప్రవేశ దరఖాస్తుల కోసం ముందస్తుగానే ఈ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందిస్తామని, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫిరోజొద్దీన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉమాదేవి, మేఘమాల, నవీణ్ కుమార్, శ్యామల, షేహనాజ్, భార్గవి, పలువురు పాల్గొన్నారు.

## నీలి-ఆకుపచ్చ-నలుపు కవాత్ సభ కరపత్రం ఆవిష్కరణ

**జనగామ కల్చరల్, మార్చి 31 ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న పురస్కరించుకుని నిర్వహించనున్న "బ్లూగ్రీన్‌బ్లాక్" (నీలి-ఆకుపచ్చ-నలుపు) కవాత్ సభ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం జనగామలోని అంబేద్కర్ చౌరస్తావద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ పిడమర్తి రవి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులకోసం అంబేద్కర్ ఆశయసాధన కోసం ఈ భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవురుపుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు, మాజీ సర్పంచ్ మిద్దపాక సిద్దులు, జేరిపోతుల పరశురాములు, దూడల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ గ్రామ సర్పంచ్ దార రంజిత్‌లు అన్నారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా రూ.20లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని విస్మరించాయన్నారు. కేవలం జీవోలను జారీ చేసి పనులను పక్కనపెట్టారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, ఉపసర్పంచ్ యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరిలో అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

**చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త**



మండలంలోని లింగగిరి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. కేంద్రం నిర్వాహణ ఎలా ఉంది. చిన్నారుల పర్యవేక్షణ ఎలా ఉందో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. బాల్యంలోనే వారి ఆరోగ్య సమస్యలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర కేంద్రాల కంటే గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలు ఆదర్శంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటి ఆర్థిక అవకతవకలపై రీ ఆడిట్ నిర్వహించాలి

**చెన్నారావుపేట, మార్చి 31, ప్రభాతవార్త**



చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై రీ ఆడిట్ నిర్వహించాలని సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి డిమాండ్ చేశారు. సొసైటిలో జరిగిన పలు అవకతవకలపై ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సొసైటిలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.1.20 కోట్ల నికర లాభం ఉన్నట్లు చూపించారన్నారు. అలాంటిది రైతు సభ్యులకు ఎందుకు చెప్పడం లేదన్నారు. ఆడిట్‌లో జరిగిన వివరాలను బహిర్గతం చేయాలన్నారు. లాభాలు ఉన్నటికి నష్టం జరిగిందని చెప్పడం మంచిది కాదన్నారు. పాలకవర్గం సిబ్బంది తీరుతో సొసైటి దివాలా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికి అప్పులకు 2.20 కోట్ల వడ్డీ చెల్లించక సభ్యుల నుండి 29లక్షల వడ్డీ మాత్రమే వసూలు చేసిందన్నారు. గోదాం నిర్వహణ, పెట్రోల్ పంపు నిర్వహణపై ఎన్నో అనుమానాలు ఉన్నాయన్నారు. సొసైటికి ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్నప్పటికి రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికార యంత్రాంగం సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అడవులపై విద్యార్థులకు అవగాహన

**రఘునాథపల్లి, వర్చి 31 ప్రభాతవార్త :**

జనగామ రేంజ్ అటవీశాఖ ఆధ్వర్యంలో రఘునాథపల్లి రిజర్వ్‌ఫారెస్ట్ లో జడ్పిహెచ్ఎస్ రఘునాథపల్లి పాఠశాల పిల్లలను వనదర్శిని కార్యక్రమానికి మంగళవారం తీసుకవెళ్లారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎక్కువ ఆవశ్యకత అడవిజంతువుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అడవి సంపదను కాపాడుకునే ప్రాథమిక విధుల గురించి అటవీశాఖ అధికారాలు విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శోభారాణి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డి.రమేష్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

**మహాలక్ష్మి పథకం తో భరోసా.**

**ఉచిత బస్సు ప్రయాణం పెద్ద ఊతం.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వారి జీవితాల్లో కీలక మార్పులు తీసుకువస్తోందని పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం – ఉత్సవాలు 2026" కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మార్చి నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు మహిళలు 1.90 కోట్ల ప్రయాణాలు చేసి రూ.133.25 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. కూలీ కార్మికులు, మధ్యతరగతి మహిళలు, ఉద్యోగినులు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారని చెప్పారు. గతంలో దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుల గురించి ఆలోచించేవాళ్లం. ఇప్పుడు ఉచిత ప్రయాణంతో సులభంగా వెళ్తున్నాం" అని ఒక లబ్ధిదారు తెలిపిన విషయాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ త్వరలో సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళ సంఘాల్లో సభ్యురాలిగా చేరాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం విశేషమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్టీసీ డీఎం రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.




## 2009 బ్యాచ్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, మార్చి 31.



హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ఐపీఎస్ అభినందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన 2009 బ్యాచ్‌కు చెందిన కిషన్, రాజ్‌కుమార్, రతన్, ఉదయ్, మోహన్‌లు వరంగల్ మామునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన సిబ్బంది తమ విధుల్లో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, నాణ్యమైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంపొందించాలని తెలిపారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# చైతన్యంతో ప్లాస్టిక్‌కు చెక్

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన దండయాత్ర.**

**విద్యార్థుల్లో చైతన్యం..**

**పర్యావరణ రక్షణకు సమిష్టి బాధ్యతపై దృష్టి**




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ప్లాస్టిక్ కాలుష్యానికి చెక్ పెట్టే దిశగా ములుగు పట్టణంలో అవగాహన కార్యక్రమాలు వేగం పుంజుకుంటున్నాయి. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా మహర్షి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంపై హెచ్చరికలు. కాలుష్య నియంత్రణ మండలి నోడల్ అధికారి వి. అరుణాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి దీర్ఘకాలిక ముప్పు కలిగిస్తాయని నిపుణులు హెచ్చరించారు. ప్లాస్టిక్‌తో ప్రకృతికి పెను ప్రమాదం. కళాశాల కరస్పాండెంట్ తుమ్మ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, డిస్పోజబుల్ కప్పులు, స్ట్రాలు వంటి వస్తువులు భూమిలో కరిగిపోవడానికి సంవత్సరాలు పట్టుతాయని తెలిపారు. వీటి వల్ల జీవవ్యవస్థలు, జంతుజాలం, జల వనరులు తీవ్రంగా దెబ్బ తింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ ఎన్. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, గుడ్డ సంచులు, పునర్వినియోగ సీసాలు, బయోడిగ్రేడబుల్ వస్తువులను ఉపయోగించా లని సూచించారు. రోజువారీ జీవితంలో »Reduce, Reuse, Recyclee సూత్రాలను పాటించాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పరిష్కారం. అకాడమిక్ కోఆర్డినేటర్ టి. సుధాకర్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమన్నారు. వ్యక్తులు, విద్యా సంస్థలు, సమాజం కలిసి కృషి చేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. విద్యార్థులు తమ పరిసరాల్లో కూడా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థుల్లో పెరిగిన చైతన్యం. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత అలవాట్లను అలవరుచుకోవాలని సంకల్పం వ్యక్తం చేశారు. పరిశుభ్రమైన, హరిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నిర్ణయించారు.

## భద్రకాళి దేవస్థానానికి 50 అడుగుల నూతన ధ్వజస్తంభం

**మార్చి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** భద్రకాళి దేవాలయానికి నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలు మేరకు వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈవో రామాల సునీత అనుమతితో భద్రాద్రి జిల్లా పాలవంచ దగ్గర గల వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ జోన్లో పాల్వంచ డిఎఫ్ఓ ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజర్ అధికారి తుల్జా నేతృత్వంలో సుమారుగా 50 ఫీట్ల ఎత్తుతో తెలంగాణ ప్రాంతంలో అత్యంత అరుదుగా దొరికే నార వేప కర్రతో భద్రకాళి దేవాలయానికి ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో భద్రకాళి వ్యవస్థాపక అర్చకులు శ్రీ బండారి శేషయ్య తో భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కుమార్ రెడ్డి మోత్కూరి మయూరి రామేశ్వర్, పాలడుగుల ఆంజనేయులు, జరతి వెంకటేశ్వర్లు, ఒరుగంటి పూర్ణ, ధర్మకర్తలు పాల్గొని భద్రకాళి దేవాలయ ధ్వజస్తంభ మరో 15 20 రోజుల్లో దేవాలయానికి చేరేలా చర్యలు తీసుకున్నారు.

## మల్లంపల్లి గ్రామపంచాయతీలో అందుబాటులో పాము కాటుకు వ్యాక్సిన్

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామపంచాయతీలో పాము కాటుకు ఉప యోగించే విరుగుడు మందు (ఆంటీ స్నేక్ వెనం వ్యాక్సిన్) అందు బాటులోకి తీసుకువచ్చారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ వ్యాక్సిన్‌ను నిల్వ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యాం రావు మాట్లాడుతూ గ్రామ పరిధిలో పాము కాటు ఘటనలు సంభవించినప్పుడు వెంటనే చికిత్స అందించే లక్ష్యంతో ఈ వ్యాక్సిన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు కూడా హాజరై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పాము కాటు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చికిత్స ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల్యాద శ్యాం రావు, ఉపసర్పంచ్ అంకం సురేష్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. గోపాల్ రావు, మెడికల్ ఆఫీసర్ డా. నాగ అన్వేష్ (రైనిగూడెం), డా. శ్రవణ్ కుమార్ (మల్లంపల్లి),108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మీ పథకం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హన్మకొండ టౌన్ మార్చి 31, ప్రభాతవార్త, :** రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు 10 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణి గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్. భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత గారు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.



## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణం పనిముట్లు పంపిణీ

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 31రాయపర్తి**

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు 17లక్షల విలువిన గడ్డి కట్టె యంత్రాలు, రోటావటోర్లు, బ్రష్ కట్టర్, పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు వంటి ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రైతుల కష్టం తగ్గించేందుకు మరియు వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్ర పరికరాల వినియోగం ఎంతో అవసరమని తెలిపారు.అలాగే రైతులు కొత్త సాంకేతిక పద్ధతులను అవలంబించి దిగుబడులను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం



అందిస్తున్న పథకాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.రైతులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలుపుతూ, తమకు అందించిన యంత్ర పరికరాలు వ్యవసాయ పనుల్లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచులు, లీలీవీ గారు , లీడిదీవీ గారు,మండల వ్యవసాయం అధికారి వీరభద్రం వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేసిన ఎమ్మెల్యే

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 31**

రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈరోజు ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.48,05,568 విలువైన కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక ప్రజలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాల లబ్ధి అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని వారు



పేర్కొన్నారు.పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పడుతుందని, సమాజంలో ఆడపిల్లల పట్ల గౌరవం పెరగడంలో కూడా ఈ పథకాలు సహాయపడుతున్నాయని ఎమ్మెల్యే గారు అన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో పారదర్శకతను పాటిస్తూ, నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు..చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చిన్ననాగారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో ఆకస్మిక తనిఖీ

### వార్త దినపత్రిక కథనం ఎఫెక్ట్

**కోడిగుడ్ల అమ్మకం ఘటనపై విచారణ..**

**రికార్డుల పరిశీలన**

**ఇనుగుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సిన ప్రభుత్వ ముద్రలున్న కోడిగుడ్లు ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో అక్రమంగా విక్రయిస్తున్నారన్న సంఘటన వెలుగు చూడటంతో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు తొర్రూర్ సీడీపీవో కమలాదేవి ఆధ్వర్యంలో రాజులకొత్తపల్లి సూపర్ వైజర్ మల్లీశ్వరి, నెల్లికుదురు సూపర్ వైజర్ సరిత, గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య తో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తీరు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, కోడిగుడ్ల పంపిణీ వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్నారులకు పెడుతున్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించారు. విధి నిర్వహణలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎలాంటి ఫిర్యాదులకు తావు ఇవ్వొద్దని సీడీపీవో ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల్లో కోడిగుడ్ల పంపిణీకి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను సీడీపీవో తనిఖీ చేసి, స్టాక్ నిల్వలను



లెక్కించారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో సంఘటన వివరాలను ఎమ్మార్వో శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్నారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌లో పోలీసులు పట్టుకున్న వాహనాన్ని వారు పరిశీలించారు. అందులోని గుడ్లను, వాటిపై ఉన్న ముద్రలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు.. ఆ కోడిగుడ్లు మహబూబాబాద్ జిల్లాకు చెందినవి కావని స్పష్టం చేశారు. పట్టుబడిన గుడ్లకు, జిల్లా పరిధిలో పంపిణీ చేస్తున్న గుడ్లకు ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన ఈ తనిఖీలకు సంబంధించిన పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని సీడీపీవో కమలాదేవి వెల్లడించారు.

## ఇనుగుర్తిలో ఏటీసీ ఏర్పాటుకు అడుగులు

**స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ, ఐటీఐ అధికారులు**

**ఇనుగుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే దిశగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏఅడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ఏ ఏర్పాటుకు ఇనుగుర్తి మండల కేంద్రంలో అడుగులు పడ్డాయి. ప్రభుత్వం ఇనుగుర్తికి మంజూరు చేసిన ఈ ఏటీసీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు మంగళవారం నాడు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. తహశీల్దార్ సుంకరి శ్రీనివాస్ సమక్షంలో స్థానిక సర్పంచ్ తమ్ముడపల్లి కుమార్, ఏటీసీ ఇంచార్జ్ మరియు ట్రైనింగ్ ఆఫీసర్ ఎన్. మల్లేశం, ఐటీఐ ప్రిన్సిపాల్ బాబు తదితరులు ఈ స్థల పరిశీలనలో పాల్గొన్నారు. ఇనుగుర్తి సమీపంలోని ప్రభుత్వ భూమి అయిన "కోతుల బోడు" ప్రాంతంలో ఉన్న సర్వే నెం. 1196 లోని భూమి ఏటీసీ భవన నిర్మాణానికి, విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. గ్రామీణ ప్రాంత యువతకు పారిశ్రామిక నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (ఇండస్ట్రీ 4.0), వృత్తి విద్యా నైపుణ్యాలలో ఇక్కడ ఉచిత శిక్షణ అందిస్తారు. తద్వారా ఇనుగుర్తి మరియు చుట్టుపక్కల మండలాల యువతకు ప్రైవేట్, కార్పొరేట్ రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. స్థల పరిశీలన అనంతరం తహశీల్దార్ సుంకరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. "కోతుల బోడు వద్ద సర్వే నెం. 1196లో గుర్తించిన భూమికి సంబంధించిన పూర్తి భౌగోళిక వివరాలు, అనుకూలతలపై ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను పంపుతాము. ఉన్నతాధికారుల ఆమోదం లభించగానే తదుపరి చర్యలు వేగవంతం అవుతాయి" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ బషీర్, మండల సర్వేయర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య, వార్డు సభ్యులు చిన్నాల పరశురాములు తదితర నాయకులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేత

**ధర్మసాగర్/వేలేరు మార్చి 31 (ప్రభాతవార్త )**



:వేలేరు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సారా శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు . మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సహాయంగా 5000 వేల రూపాయలు బిల్లా యాదగిరి, వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కు అయినా శ్రీనివాస్ మరణించడం చాలా దురదృష్టకరమని వారి కుటుంబానికి భవిష్యత్తులో ప్రభుత్వపరంగా సహాయం అందిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేలేరు మేజర్ గ్రామ ఉప సర్పంచ్ శ్రీకర్,గౌడ కుల సంఘం అధ్యక్షులు కుమారు,గౌడ కుల సంఘం పెద్దలు చిరంజీవి,రమేష్ ,వెంకటేశ్ ,వీరన్న, లక్ష్మీనారాయణ, రవి,రాజశేఖర్, శ్రీను గ్రామ పెద్దలు రాజయ్య, సునీల్ ,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం

**భీమదేవరపల్లి:మార్చి31(ప్రభాత వార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోపగోని తిరుపతి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు . అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ టీకాలు వేయడం వల్ల పశువుల గాలికుంటు వ్యాధి నుంచి పశువులను రక్షించు కోవడానికి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలతి , సురేందర్, చంద్రమౌళి, రాజయ్య రవీందర్, చల్లా కిరణ్ ,దావీద్ , రాములు, వెంకన్న, ఎల్లయ్య ,గ్రామ పెద్దలు, రైతులు, పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి 31**

రాయపర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అవసరాలు ఏమున్నా సర్పంచ్ గారికి గ్రామ సభలు ద్వారా తెలియజేసి వారి యొక్క సమస్యలను నా దృష్టికి నేరుగా తీసుకువస్తారు నేను పరిష్కారం చేసి మీ సర్పంచి ద్వారా అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు సర్పంచ్ ని చైర్ల కూర్చోబెట్టి శుభాభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పార్టీ నాయకులు మండల నాయకులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ విధులకు ఆటంకం కల్గించిన వ్యక్తులు అరెస్ట్.

**రిమాండ్ కు తరలింపు.**

**ఎస్ఐ తిరుపతి.**

**బయ్యారం,ప్రభాత వార్త,మార్చి 31.**బయ్యారం మండలం సంతులాల్ పోడు తండా గ్రామంలో మార్చి 28న పోలీస్ విధులను ఆటంకం కల్గించిన సంఘటనకు సంబంధించి సంతులాల్ పోడు గ్రామానికి చెందిన బానోత్ రవికుమార్, బానోత్ నవీన్ కుమార్,బానోత్ భాస్కర్ అనే ముగ్గురు వ్యక్తులను మంగళవారం బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకొని, వారిపై నమోదైన కేసు ప్రకారం పోలీసులు చట్టపరమైన విధులు నిర్వహిస్తున్న సమయంలో అడ్డంకులు కల్పించినందుకు గాను వారిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు బయ్యారం ఎస్సై తిరుపతి తెలిపారు. ఇలాంటి చర్యలు చట్ట విరుద్ధమని,పోలీస్ విధులను ఆటంకపరచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పేద ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాల మార్చి 31 (ప్రభాత వార్త**



)ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ్మ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....65 మంది లబ్ధిదారులకు 65 లక్షల 7540 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి ్మ, 87 మంది లబ్ధిదారులకు 34 లక్షల 21వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా 5660 మందికి 40కోట్ల 39 లక్షల 38వేల 452 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి ్మ ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నారాయణ, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు

## రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలి

**నడికుడ,మార్చి31(ప్రభత వార్త):**



పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బకాయిలను చెల్లించాలని నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న వింజమూరీ మనోరమ పదవి విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత బకాయిలు ఆలస్యమవడంతో పలువురు ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని వాటిని వెంటనే చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి ఇప్పిస్తానని, నగదు రహిత హెల్త్ కార్డును, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ప్రమోషన్లు కూడా ఇప్పిస్తానని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో తన సేవలు అందించి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన మనోరమ గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె శేష జీవితం బాగుండాలని అన్నారు. అనంతరం శ్రీపాల్ రెడ్డి వింజమూరి మనోరమ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా మనోరమ దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టే ముక్కల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, గౌరిశెట్టి శ్రీధర్, నన్నేసాహెబ్, మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు,నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్,ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు శంకర్, జిల్లా కార్యదర్శి బేబీ రాణి, జయశ్రీ, ప్రణీత, శ్రీదేవి, సబీనా అంజుమ్, రమా, నరసింహారెడ్డి, శ్రీనివాస్, భరత్ జితేందర్ రావు, జయేందర్ , రాజేందర్, పరకాల మండల శాఖ అధ్యక్షులు దగ్గు తిరుపతిరావు, కౌకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసూనంబ మరియు ఉపాధ్యాయ బృందము, పాల్గొన్నారు

## పల్లె ప్రకృతి వనాలపై పట్టింపు కరువు

**.లక్షలు ఖర్చుచేసి వృథాగా వదిలేశారు**

**గ్రామాల్లో కరువైన ఆహ్లాదంపట్టించుకోని అధికారులు**

**కళ తప్పిన పల్లె ప్రకృతి వనాలు**

**నడికూడ,మార్చి 31 (ప్రభాత వార్త):**

ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం,పచ్చదనాన్ని కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. వాటి నిర్మాణానికి లక్షలు ఖర్చు చేసింది. మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టింది. కానీ నేడు కాంగ్రెస్ హయాంలో క్షేత్రస్థాయిలో పల్లెల్లో ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా మారింది. సరైన నిర్వహణ,అధికారుల పర్యవేక్షణ లేక ప్రకృతి వనాలు నేడు ఎడారిలా మారాయి. మొక్కలు దెబ్బతినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారు తప్పా సంరక్షణకోసం నీరు పోయడం విస్మరించారు.కనీసం ఎండిపోయిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హన్మకొండ జిల్లా నడికూడ మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనాలు ఏర్పాటు చేశారు.లక్షలు ఖర్చుచేసి పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు నిర్వహణను గాలికి వదిలేశారు.కొన్ని పల్లెప్రకృతి వనాల్లో పశువులు,మేకలు సంచరిస్తున్నాయి. మరికొన్ని పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు అందక ఎండిపోయ ాయి.పల్లె ప్రకృతి వనాలను బీఆర్ఎస్ ప్రభ ుత్వం ప్రతి ష్టా త్మకంగా తీసు కుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో ప ంచాయతీలకు అందించిన ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు నిరుపయోగంగా మా రాయి. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకొని పల్లెప్రకృతి వనాలపై దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు



## ఉమ్మడి జిల్లా లయన్స్ జోన్స్ చైర్ పర్సన్ గా గుండ్ల శ్రీనివాస్

**మార్చి 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉమ్మడి జిల్లా లయన్స్ సమ్మేళన్ సమరహో కార్యక్రమం ఆదివారం కాజీపేట పరిధిలోని రెడ్డి కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ బాబురావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే లయన్ స్టిక్ ఇయర్ 20262027 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గవర్నర్ గా ఎన్. సుధాకర్ రెడ్డి, ఫవర్ ఎఫ్విడీజీ గా హరి కిషన్ రెడ్డి, ఎస్ వి డి జి గా రమణారెడ్డి, జిల్లా చీఫ్ అడ్వైజర్ గా ముచ్చ రాజి రెడ్డి, రీజన్ చైర్ పర్సన్ గా సులోచన, జోన్ చైర్ పర్సన్ గా గుండ్ల శ్రీనివాస్, అదేవిధంగా జిల్లా మిగతా కార్యవర్గమును ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గుండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్ సేవా సంస్థలో గత పది సంవత్సరాలుగా వివిధ బాధ్యతలను నిర్వహించాను. గతంలో క్లబ్ అధ్యక్షునిగా, క్లబ్ ప్రధాన కార్యదర్శిగా, క్లబ్బులో అనేక బాధ్యతలను, జిల్లా చీఫ్ ఎటర్ గాను బాధ్యతలను నిర్వహించాను అన్నారు. నా యొక్క సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు జిల్లా స్థాయిలో, మల్టిపుల్ స్థాయిలో, జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను మరియు ప్రశంసలను అందుకున్నాను. నా యొక్క సేవలను గుర్తించి గవర్నర్ ఈ సంవత్సరం నాకు జోన్ చైర్ పర్సన్ గా బాధ్యతలను అప్పగించారు






## 37 ఏళ్ల సేవలకు ముగింపు

**దేవునూరు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సునందకు ఘన వీడ్కోలు**



**ధర్మసాగర్, మార్చి 31 (ప్రభాతవార్త)**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించిన బి.బి. సునంద పదవీ విరమణోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయుడు పి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయురాలు సునంద మరియు వారి కుటుంబ సభ్యులను పాఠశాల గేటు వద్ద నుంచి పుష్పాలు చల్లుతూ బ్యాండ్ మేళంతో ఆహ్వానించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఉపాధ్యాయులు సునంద గారితో తమ అనుభవాలను పంచుకొని ఆమె సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా తన ప్రసంగంలో ప్రధానోపాధ్యాయురాలు సునంద 37 సంవత్సరాల ఉపాధ్యాయ సేవలో పొందిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ,విద్యతోనే ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు.స్త్రీ పురుష భేదం లేకుండా చదువులో అందరూ సమానులని, క్రమశిక్షణతో చదువుకుంటే విజయం సాధ్యమని విద్యార్థులకు సూచించారు.తదనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులు సునందను ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ సందర్భంగా సునంద తమతో కలిసి పనిచేసిన ఉపాధ్యాయులు, సిబ్బందికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రేమ కానుకలనుఅందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు ్ ప్రీతి,ప్రాథమిక పాఠశాలఉపాధ్యాయులు,బోధనేతర సిబ్బంది, దేవనూరు సర్పంచ్ హింగే రవీందర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సాంబలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పగడాల

**పరకాల మార్చి 31 (ప్రభాత వార్త**



)భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మంగవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ,కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ,హన్మకొండ జిల్లా ఇంచార్జి మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యుడు మార్తినేని ధర్మారావు, రాజేశ్వర్ రావు ,ఒంటెరు జైపాల్ , వన్నాల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, డా. పెసరు విజయచందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్, బిజెపి జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు కాళీ ప్రసాద్ రావు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీని జిల్లాలో మరింత పటిష్టం చేసి, మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు అందించి బిజెపి జెండా ఎగురవేయాలన్నారు.ప్రజలకు సేవ చేస్తూ భవిష్యత్తులో పార్టీలో అంచలంచలుగా ఎదిగి జాతీయా స్థాయిలో పదవులు పొంది పార్టీకి సేవ చేయాలని బిజెపి నేతలు ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్,మున్సిపల్ కౌన్సిలర్లు కుక్కల విజయకుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

వరంగల్ క్రైం మార్చి 31 ప్రభాతవార్త



ఎన్ ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా గుట్కా విక్రయాలు , పేకాట, బెట్టింగ్ లను ఎన్ ఫోర్స్మెంట్ తో కట్టడి చేయాలని అన్నారు.గంజాయిను విక్రయించే పాల్పడే మూలలపై దృష్టి సారించాలని అన్నారు. వకమిషనరేట్ పరిధిలో పేకాటరాయుళ్ళపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానంగా శివారు ప్రాంతాల్లో స్థానిక పోలీసులు నిరంతరం నిఘా పెట్టాలని,చోరీలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కాలనీలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు సంబంధిత అధికారులు, కృషి చేయాలని, స్టేషన్ అధికారులు తమ పరిధిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలనని అన్నారు. గంజాయి వినియోగదారున్ని పట్టుకోవడంతో మన బాధ్యత అయిపోతుందని అనుకొంకుండా గంజాయిని విక్రయించే వారి గుర్తించి అరెస్టు చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపట్టిన ఆరైవ్ ఆలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న రీతిలో అవగహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రాబోవు హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, జనగామ ఏ.ఎస్పీ చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, అదనపు డిసిపిలు ప్రభాకర్ , రవి,బాలస్వామి,శ్రీనివాస్ తో పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు, అర్.ఐలు ఎస్.ఐలు పాల్గొన్నారు.




# ట్రాక్టర్ టైర్ కిందపడి ఆరేళ్ల బాలుడు మృతి

వర్ధన్నపేట/మార్చి 31 ప్రభాత వార్త



ట్రాక్టర్ టైర్ కిందపడి ఆరేళ్ళ బాలుడు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన అడ్డగట్ట అశోక్ దంపతులకు కుమారుడు కలడు. తెల్లవారుజామున ఉరుములు మెరుపులు రావటంతో కల్లంలో ఆరబోసిన మక్కలను దగ్గరకు చేద్దామని పిల్లలతో కలిసి పొలం దగ్గరకు వెళ్లారు. కుమారుడు అడ్డగట్ట మన్విత్ ను పొలం వద్ద ఓ పక్కన కూర్చో బెట్టారు. తండ్రి అశోక్ ట్రాక్టర్ పక్కకు జరుపుతుండగా మన్విత్ అనుకోకుండా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక టైర్ కిందపడి మృతి చెందాడు. కళ్ల ముందే కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సేవలు అభినందనీయం

వర్ధన్నపేట/మార్చి 31 ప్రభాత వార్త



రోటరీ క్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయం అని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్ టి ఎన్. వి బాలకోటి రెడ్డి, ఆర్టిఏ కళ్యాణ్ పొంగులూరి, పార్టీ ఎన్ లక్ష్మీ ్మ విసిరెడ్డి, ఆర్ టి ఎన్ డాక్టర్ బాలకోటయ్య చేతుల మీదుగా మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కావలసిన .. ఒక లక్ష 40 వేల విలువ కలిగిన ఫర్నిచర్, టేబుల్స్ ఫ్యాన్స్ సౌండ్ సిస్టం ఆల్మరస్ బీరువాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవెల్లి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారు చేసిన సహాయం మరువలేనిది అన్నారు పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయం అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ప్రధానమైన పిల్లర్ వంటి వారని విద్యార్థులకు విలువలతో కూడిన చదువులు నేర్పించాలని కోరారు. చదువు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తే విలువలు జీవితాన్ని నిలబెడతాయని సూచించారు. విద్యార్థులు ఏకాగ్రతతో కూడిన చదువులు చదవాలని చదువు ఒకటే జీవితాన్ని మార్చేస్తుందని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలకు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ విద్యార్థులు చాలా యాక్టివ్ గా ఉన్నారని చదువులలో మంచి మెలకువలు కలిగిన విద్యార్థులుగా ఇంకా తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులు తమ సంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్, ఉపాధ్యాయులు బ్యుల బెట్రీస్, డి రాజకుమారి, యం అనిత, ఎండి రహీం, టి శ్రీనివాస్, జి సురేష్, సర్వ సుల్తానా, రిజ్వాన, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలి

## స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి

## జస్టిస్ బి. చంద్రకుమార్ ప్రొఫెసర్ వెంకట్ నారాయణ

గీసుగొండ మార్చి 31 ప్రభాతవార్త




తెలంగాణ రైతు సంఘం అబ్బనీ కుంట కార్యాలయంలో రాష్ట్ర రైతు సంక్షేమ సమితి , తెలంగాణ రైతు సంఘం కలిసి రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ సోమిడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. సదస్సు ప్రారంభం లో ఈ మధ్యకాలంలో మరణించిన రైతన్న ఉద్యమ నేత, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత "కూసం రాజమౌళి " చిత్రపటానికి పూలమాలలు వేసి రాష్ట్ర రైతు సదస్సు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ బి .చంద్రకుమార్, ప్రొఫెసర్: కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ మన దేశంలో వ్యవసాయ రంగంపై 60!! ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు ఇటువంటి రంగాన్ని బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష ్యంగా పెట్టుకుని బలోపేత చర్యలు చేపట్టాలి. అందులో భాగమే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ ఏర్పాటు జరిగింది. ఇట్టి కమిటీ అనేక రకాలుగా ఆలోచించి కొత్త వంగడాలను కనుగొని అధిక దిగుబడి వచ్చే విధంగా తయారుచేసారు. ఇట్టి పంటలకు ప్రభుత్వమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేపట్టాలని రైతులకు రూపాయి పెట్టుబడికి మరో 50 పైసలు కలిపి మొత్తంగా రూపాయిన్నర అందించాలని నివేదికను ప్రభుత్వానికి కమిషన్ అందించడం జరిగింది. ఈ విధానాన్ని ఏ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదు. పైగా వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది .ఇతర దేశాల పంటలను మాత్రం దేశంలో ఎలాంటి సుంఖాలు లేకుండా అమ్ముకునే విధానాన్ని ప్రవేశపెట్టింది . మన రైతులకు మాత్రం ప్రభుత్వా లు ఎలాంటి తోడ్పాటును అందించకుండా నూతన వంగడాలను సప్లై చేయకుండా పండిన పంటకు గిట్టుబాటు ధర ప్రవేశపెట్టకుండా రైతులు అప్పుల కుబీలో పడడానికి కారణం అవుతున్నాయి. ఈ విధంగా రైతుల ఆత్మ హత్యలకు పరోక్షంగా పాల్పడుతుందని చెప్పొచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయ రంగాన్ని ఆదుకునేది ఎవరు ? ఇది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి. ఓదెల రాజయ్య, తెలంగాణ ఉద్యమకారుల వేదిక కన్వీనర్ సోమరామ్మూర్తి రాష్ట్ర కార్యదర్శి పల్నాటి మల్లేశం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు , హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఊరటి అంశారెడ్డి మొదలగు రైతు సంఘం నాయకులు అనేక మంది రైతులు రాష్ట్ర సదస్సులో పాల్గొని విజయవంతం చేశారు.

# పేద కుటుంబం పెళ్లికి చేయూత

వరంగల్ సిటీ మార్చి 31 ప్తభాతవార్త



వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిక్కులపల్లి సతీష్ సోదరి కుమార్తె సాత్విక పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోడం శివకృష్ణ తమ వంతు సహాయంగా 50 కేజీల బియ్యం దినసరి సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వంత పార్టీ సభ్యులు తమ కుటుంబంతో సమానమని అందుకే తన వంతుగా చేయూతను ఇచ్చానని అన్నారు. కొండా దంపతులకు అండగా తమది ఉడుతా భక్తి సహాయమని కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామను తెలిపారు. కత్తెర శాల శ్రీధర్, కె.ఎస్.కె టీం సభ్యులు కొమ్మరాజుల సందీప్ బొమ్మగాని శ్రీనివాస్ తొగరు చందు దయాసింగ్ బాలచైతన్య శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన వరంగల్ అఖిలపక్షం నాయకులు

వరంగల్ సిటీ మార్చి 31 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గంజాన్ పాక్ ప్రాంతంలోని అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలనీ స్థానిక అఖిల పక్షం నాయకులు బీజేపీ సీనియర్ నాయకులు ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోని జాన్ పాక్ ప్రాంతంలోని అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు. అందుకే పార్టీలకు అతీతంగా కలవడం జరిగిందని తెలిపారు. దీనికి సానుకూలంగా ఎంపీ స్పందించి సౌత్ సెంట్రల్ రైల్వే జీ.ఎంతో ఫోన్ చేసి ఏటువంటి ఇబ్బందులు లేకుండా రెండు అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ సాంక్షన్ చేసిన ఈ రెండు అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణాల వల్ల వరంగల్ పరకాల లోని 17,16,36,37,27 డివిజన్ లోని సుమారు 50 వేల మంది ప్రజానీకానికి రవాణా సౌకర్యార్థం, ఎంతో మంది స్కూల్ పిల్లలకు రాత్రి వేళ హాస్పిటల్ లేదా ఇతర ప్రజల రవాణా అవసరాల నిమిత్తం ఈ అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం ఉపయోగపడనుంది అన్నారు. గత 30 ఏండ్ల ప్రజల కోరికైన ఈ అండర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం కొందరి స్వార్థపరుల మెప్పు కొరకు అధికార పార్టీ నాయకుడుతో ఈ 15 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం ఆపివేసే ప్రయత్నం జరుగుతుందని హెచ్చరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులలో ఏటువంటి అవాంతరాలు ఏర్పడినా నిరసనలు ఎదురుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా నాయకులు జానీ, మాజీ ఎం.పీ.టీసీ షమిమ్ బేగం, మీర్ మహిళా ప్రెసిడెంట్ సయ్యద్ ఇమైథుల్లా, ఉపాధ్యక్షులు తాజుద్దీన్, మాజీ బీఆరెస్ ఉప సర్పంచ్ గోపగని శంకర్, మాజీ బీజేపీ ఉపసర్పంచ్ మనుపాటి ఎల్లయ్య, గుండం శ్రీను, రబ్బానీ, రెహమత్ ఇతరులు పాల్గొన్నారు.



# రూ.32.15కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

**- వైస్‌చైర్మన్ సీటింగ్‌పై బీఆర్ఎస్ కౌన్సిలర్ల వాకౌట్**

**- కౌన్సిల్‌లో వార్తకథనంపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్‌పాండు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ మున్సిపల్ కార్యాలయంలో జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో 2026-27 బడ్జెట్ విషయమై చర్చ జరగాల్సి ఉండగా వైస్‌చైర్మన్ సీటు కేటాయింపుపై నిరసన వ్యక్తంచేస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కౌన్సిల్ సభనుంచి వాకౌట్‌చేసిన సంఘటన మంగళవారం నెలకొంది. అనంతరం నిర్వహించిన కౌన్సిల్‌లో జనగామ మున్సిపల్‌కు 2026-27రాబోయే ఆర్థికసంవత్సరంలో రానున్న ఆదాయాన్ని అంచనా వేసి రూపొందించిన రూ.32.15కోట్ల బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదించింది.

**- బడ్జెట్ సమావేశం నుంచి బీఆర్ఎస్ కౌన్సిలర్ల వాకౌట్..:**

జనగామ మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ -2026-27 సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిల్ సమావేశానికి 16వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఉడుగుల కిష్టయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌కు స్టేజీపై సీటు ఏర్పాటు చేయకపోవడంపట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో వైస్‌చైర్మన్‌కు స్టేజీపై సీటు ఏర్పాటు చేయకపోవడం అవమానకరమని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్‌చేసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.

**- "వార్త" కథనంపట్ల అధికారులను నిలదీసిన కౌన్సిలర్..:**

జనగామ జిల్లాకేంద్రంలోని హన్మకొండ రహదారిలోని లోటస్ హాస్పటల్ కు సంబంధించి అనుమతి ఒకటితీసుకొని క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులను తప్పుదోవ పట్టించిందని, అలాగే హాస్పటల్‌లో యాజమాన్యం తీవ్రంగా అక్రమాలకు పాల్పడుతుందని తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ జనగామ పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు.



ఈఘటనపై "వార్త" జాతీయ దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన కథనాన్ని కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ పాండు చూపిస్తు అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని వారిని నిలదీశారు. ఈసందర్భంగా లోటస్ హాస్పటల్‌కు సంబంధించి మున్సిపల్ నుంచి అనుమతులు ఎలా ఇచ్చారని వారిని ప్రశ్నించారు. ఈవిషయమై ఇరవై రోజులుగా ప్రశ్నిస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలనికోరారు. అదేవిధంగా అరవైసంవత్సరాలకు పైబడిన వారు పనిచేస్తున్నారని, వారితో ఇంకా ఎందుకు పనులు చేయిస్తున్నారని తెలుపగా స్పందించిన కమిషనర్ వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, అలాగే హాస్పటల్‌కు సంబంధించి కూడా రెండుమూడు రోజుల్లో విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. అధికారుల కొరత ఉండడంపట్ల కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని త్వరలోనే అన్ని విషయాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

# అకాల వడగండ్ల వర్షంతో నీటిపాలైన మక్కలు

**అమ్మకానికి తెచ్చినపంట**

**తడిసిపోవడంపట్ల రైతుల ఆవేదన**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఉరుములు మెరుపులతో కూడిన అకాల వడగండ్ల వర్షం జనగామ జిల్లా రైతులపై తీవ్ర ప్రభావం చూపించింది. మంగళవారం తెల్లవారుజామునుంచే కురిసిన అకాల వర్షంతో జనగామ మార్కెట్‌కు తీసుకవచ్చి ఆరపోసిన వేల క్వింటాళ్ల మక్కలు తడిసిముద్దకావడంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. కష్టపడి పండించిన పంట కళ్లముందే పాడైపోవడంచూసి రైతులు బోరుమన్నారు.

**-యార్డులో మక్కల దుస్థితి.. రైతుల ఆవేదన..:**

జిల్లా వ్యాప్తంగా మార్కెట్ యార్డులకు తీసుకవచ్చిన మక్కలను రైతులు ఆరబోసేందుకు నేలపై ఆరబోయగా అకాల వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపంగానెలకొని మక్కలు పూర్తిగా తడిసిపోయాయి. యార్డులో



కొన్నిచోట్ల మక్కలు మొత్తం నీట మునిగిపోవడంతో పూర్తిగా పాడైపోయిన పరిస్థితి నెలకొంది. దీంతో ఆరుగాలం కష్టపడి విక్రయానికి మార్కెట్ యార్డుకు అష్టకష్టాలకోర్చి తీసుకవచ్చి తేమశాతాన్ని తగ్గించేందుకు ఆరబోసిన పంట అకాలవర్షంతో తడిసి ముద్దకావడంతో ఆశలన్నీ నీటిలో కలిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి సాగుచేసినందుకు అకాల వర్షం మరింత కష్టాల్లోకి నెట్టిందని రైతన్న బోరుమన్నారు.

**- తడిసిన మక్కలకు నష్టపరిహారం ప్రకటించాలని రైతుల డిమాండ్..:**

జనగామ మండలంతోపాటు జిల్లాలోని పలు గ్రామాల్లో కూడా కోతపూర్తయిన



మక్కలను రైతులు పొలాల్లోనే ఆరవేశారని, వర్షం కారణంగా అవి తడిచి ముద్దయినట్లు, అలాగే మార్కెట్‌యార్డులో విక్రయానికి తరలించిన మక్కలకు మార్కెట్‌లో కనీస మద్దతు ధర రాకపోవడం వల్లనే యార్డులో ఉంచుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని దీంతో అకాల వర్షంతో యార్డులోని మక్కలు తడిచిముద్దయి నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, యార్డులో సరైన గోదాములు, కవర్లు లేకపోవడం వల్లనే పంటను రక్షించుకోలేకపోయామని బాధిత రైతులు ఆరోపించారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించాలని, తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విప్లవకారుల త్యాగాలు అజరామరం

దేవరుప్పుల, మార్చి 31 ప్రభాతవార్త :

ప్రజల కోసం, ప్రజా సమస్యలకోసం పోరాటాలు చేస్తూ అసువులు బాసిన విప్లవవీరుల త్యాగాలు అజరామరంగా నిలుస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగారులో ఎన్‌కౌంటర్‌లో అసువులు బాసిన మావోయిస్టు అగ్రనేత, దండకారణ్య స్పెషల్‌జోన్ కమిటీ సభ్యురాలు, ప్రెస్‌కమిటీ ఇన్‌చార్జ్, గుమ్మడవెల్లి రేణుక, అలియాస్ మిడ్కో, అలియాస్ చైతు, అలియాస్ చిట్టెమ్మ ప్రథమవర్థంతి ని పురస్కరించుకొని ఆమె స్వగ్రామమైన జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో కుటుంబసభ్యుల మధ్య జరిగింది. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులతోపాటు పలువురు వక్తలు రేణుక స్మారక స్థూపంవద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం రేణుక తండ్రి సోమయ్య అధ్యక్షతన అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మకుమారి, పిఓడబ్ల్యు సంధ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, మాతృక పత్రిక ఎడిటర్ రామాసుందరి, పౌరహక్కుల సంఘం ప్రతినిధి లక్ష్మణ్, విప్లవ రచయితల సంఘం ప్రతినిధి పాణి, సామాజిక ఉద్యమ కార్యకర్త సజయ్, సీనియర్ జర్నలిస్ట్ భరద్వాజ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీని అంతం చేస్తామని కేంద్రప్రభుత్వం డేట్ లైన్ ఇచ్చినరోజు మార్చి 31అని తెలుపుతూ ప్రభుత్వాలు ఉద్యమం లేకుండా చేయొచ్చేమో కానీ... మనుషుల చరిత్రను నిలబెడుతోందని వారు అన్నారు. పోరాటాలు అనుభవాలకు గుణపా టాలుగా ఇస్తారన్నారు. రేణుక పోరాటచరిత్ర ఈ గ్రామంలో అందరిని కలిపిందని వారు పేర్కొన్నారు. ఎంతమందిని చంపుకుంటూ పోయినప్పటికీ దోపిడి, పీడన ఉన్నంతకాలం పోరాటం ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంతోమందిని పొట్టన పెట్టుకున్న ఫ్యాక్షనిస్ట్ కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని వారు పిలుపునిచ్చారు. రేణుక భౌతికంగా మననుంచి దూరమైనప్పటికీ ఆమెజ్ఞాపకాలు సజీవంగా ఉంటాయన్నారు. ఆమె



చిరస్మరణీయులుగా మిగిలిపోతుందని వారు పేర్కొన్నారు. ప్రజల్లో ఉండి ఎప్పటికప్పుడు అక్కడ ఎదుర్కొంటున్న జీవన స్థితిగతులను తెలుసుకుంటూ కథలు, కవితలు, నవలల రూపంలో రచయిత్రిగా రాసుకుంటున్న ఆమెను ఆపరేషన్ కగార్ పేరుతో పొట్టన పెట్టుకున్నారన్నారు. రేణుక ఆశయరూపాన్ని మధ్యలోనే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మట్టుపెట్టిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించాల్సిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రేణుక తండ్రి సోమయ్య, తల్లి జయమ్మ, సోదరులు వెంకట కిషన్‌ప్రసాద్, రాజశేఖర్, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పలు విప్లవసంఘాల ప్రతినిధులు, మాజీ మావోయిస్టులు, సానుభూతిపరులు, పలు పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



### బడ్జెట్ సమావేశం నుంచి బీఆర్ఎస్ కౌన్సిలర్ల వాకౌట్

**- వైస్‌చైర్మన్‌కు స్టేజీ సీటు ఏర్పాటు చేయకపోవడంపై ధర్నా**



జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :

జనగామ మున్సిపల్ కౌన్సిల్ బడ్జెట్ -2026-27 సమావేశం మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కౌన్సిల్ సమావేశానికి 16వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ ఉడుగుల కిష్టయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈసమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌కు స్టేజీపై సీటు ఏర్పాటు చేయకపోవడంపట్ల బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ సమావేశంలో వైస్‌చైర్మన్‌కు స్టేజీపై సీటు ఏర్పాటు చేయకపోవడం అవమానకరమని ఆరోపిస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్‌చేసి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైస్‌చైర్మన్ భూష పర్వతాలు, కౌన్సిలర్లు సెవెల్లి మధు, ఉడుగుల కిష్టయ్య, సమద్, దుర్గాప్రసాద్, పానుగంటి సువార్త, గునిగంటి వెన్నెల, సాజిద్ కమర్, ఎనగందుల అనూష, మామిడాల రజిత, దేవర రమ తదితరులు పాల్గొన్నారు. కాగా, మున్సిపల్ బడ్జెట్‌వంటి ముఖ్యమైన అంశంపై చర్చించాల్సిన సందర్భంలో ప్రొటోకాల్‌తో కౌన్సిలర్ల వాకౌట్ వివాదంపట్ల పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

### హనుమాన్ దేవాలయంలో అన్నప్రసాద వితరణ

జనగామ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని హైదరాబాద్‌రోడ్డులోగల హౌజింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన భక్తాంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బాష్యకార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆంజనేయస్వామికి ప్రత్యేకపూజలతోపాటు అన్నప్ర సాద వితరణ నిర్వహించారు. శ్రీరామనవమి రోజున జరిపిన శ్రీసీతారామ కళ్యాణం అనంతరం శ్రీరాములవారికి పోసిన ఒడిబియ్యాన్ని మంగళవారం పదహారుపండుగ రోజున ప్రత్యేకపూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో హనుమాన్ మాలదార స్వాములు అధికసంఖ్యలో హాజరై శ్రీరామనామ జపంతోపాటు జై హనుమాన్ జైజైహనుమాన్ అంటూ మాలదారులు భజనలతో ఆలయం మారుమోగింది. అనంతరం హనుమాన్ స్వాములు భిక్ష ఏర్పాటు తోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అంజనేయులు, కేమిడి రమేష్, చిక్కుడు భాస్కర్, హనుమాన్ మాలదార స్వాములు రాంమనోహర్, మల్లేశ్, దేవేందర్, శ్రీను, సిద్దులు, మధు, గణేష్, హరీష్, సూదన్, క్రిష్ణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ కూలీలకు వసతులు కల్పించాలి

బచ్చన్నపేట, వర్చి 31 ప్రభాతవార్త :



ఉపాధిహామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలని ఎంపిడివో మమత తెలిపారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యక్రమంలో ఎంపివో కృష్ణ అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకం చట్టంప్రకారం పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స కిట్లు, చిన్నపిల్లల కోసం ఆయా వంటి కనీస వసతులు కల్పించాలని, వేసవిలో వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందించడం తప్పనిసరి అని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కనీస వేతనం రూ.307గా నిర్ణయించినట్లు పని ప్రదేశంలో ఉండాల్సిన కనీస వసతులు కూలీలకు అందుబాటులో సురక్షితమైన తాగునీటి సౌకర్యం, ఎండతీవ్రత ఎక్కువగా ఉంటే విశ్రాంతి తీసుకోవడానికి నీడ, పని ప్రదేశంలో చిన్నపాటి గాయాలకు చికిత్స అందించే ఫస్ట్ ఎయిడ్ కిట్, ఆయా చిన్న పిల్లలతో వచ్చే మహిళాకూలీల కోసం పిల్లలను చూసుకునే వసతి, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ లకు తెలియచేశారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**



విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ బి.జాన్ నాయక్ డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం డిటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యా పరంగా వివిధ శాఖలో పోస్టులు ఖాళీలు గా ఉండడం వలన పర్యవేక్షణ లోపించిందన్నారు. విద్యారంగానికి ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ డిఏలు, పి అర్ సి ప్రకటించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో డి టి ఎఫ్ నర్సంపేట మండల కమిటీని ఎంపిక చేశారు. డిటీ ఎఫ్ మండల అధ్యక్షుడిగా ఎస్.కె. సర్దార్, ఉపాధ్యక్షులుగా ఎం. శాంతమ్మ బోగోజు వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శిగా కొర్ర రమేష్,కార్యదర్శులు గా మర్ద వెంకటేశ్వర్లు,జి.బిక్షపతి, ఎస్. గోపాల్ రావు, జిల్లా కౌన్సిలర్ గా దార్ల రవీందర్, ఎన్.విజయ కునమల్ల కొమ్మాలు, పాలడుగుల రాజేందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా జి. బుజ్జి రాములు, సభ్యులుగా బి.శోభన్ కుమార్,మహ్మద్ ఉస్మాన్ పాషాలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమం లో డి టి ఎఫ్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, మాజీజిల్లా కార్యదర్శి కక్కెర్ల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కె. నరసింహులు, రాష్ట్ర కౌన్సిలర్ కునమల్ల కొమ్మాలు, ఖానాపురం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా కౌన్సిలర్ యాకయ్య నల్లబె ల్లి మండల ప్రధాన కార్యదర్శి పూజారి రవి, డి టి ఎఫ్ సీనియర్ సభ్యులు వెంకటేశ్వర ప్రసాద్ ర్నా చంద్రు, ఖాజమైనుద్దీన్, ఎం మురళి తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్‌రెడ్డిపై ఎస్సీఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అవమాన పరుస్తూ మాట్లాడిన హుజురాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బొజ్జతారకం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) బొజ్జతారకం పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం శ్రీరాముల పైడి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన(ఆర్ పిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వర రమేష్ హాజరైన సమావేశంలో జన్ను సాంబయ్య మాట్లాడుతూ ఆదివారం నాడు హైదరాబాదులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా దళిత ప్రజల పక్షపాతి అయినా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అవమానపరుస్తూ అవహేళన చేస్తూ మాట్లాడిన హుజురాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే కడియం శ్రీహరికి క్షమాపణ చెప్పాలని లేనియెడల తెలంగాణ ప్రజల అగ్రహానికి గురికాక తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టి హుజురాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎడ్ల రవి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సహిదా, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ శ్రీరాముల పైడి, జిల్లా అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు కొండి రాజు, మంచాల వెంకటేశ్వర్లు, నాలికె యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్, జిల్లా కార్యదర్శులు దొడ్డే రాజు, రుద్రారపు హేమలత, బుర్రి సాంబలక్ష్మి, కొంద్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి పాటుపడండి :-ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**






నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టిన పాలకవర్గం పట్టణాభివృద్ధికి తోడ్పడాలని పట్టణాభివృద్ధికి పాటుపడాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశం చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో నర్సంపేట పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుదామని అన్నారు. కొత్త పాలకవర్గం అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని అదేవిధంగా మున్సిపల్ అధికారులు, పాకలవర్గం సమన్వయంతో పనిచేస్తూ పట్టణాభివృద్ధికి బాటలు వేయాలన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం డ్రైనేజీ త్రాగునీటి సమస్యలతో పాటు పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి రోజు సానిటేషన్‌తో పాటు నీటి సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యేగా పట్టణాభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు నిత్యం కృషి చేయాలన్నారు. ఐదేండ్ల పాలన కాలంలో పట్టణాభివృద్ధే ధ్యేయంగా పనిచేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అడీషనల్ కలెక్టర్ గణేష్, కమీషనర్ కాట భాస్కర్, వైస్ చైర్మన్ గందం నరేందర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్‌పై హర్షం

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**



తెలంగాణ అసెంబ్లీలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్‌కు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్ర పటాలకు నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిధల సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్ ఆమోదం పొందడం ప్రతి న్యాయవాదికి గర్వకారణమని ఈ రోజు సాధించిన విజయానికి వెనుక అనేక సంవత్సరాలుగా న్యాయవాదులు చేసిన నిరంతర పోరాటం, ఉద్యమాలు, త్యాగాలు దాగి ఉన్నాయి. ప్రతి అడుగు పోరాటంతో, ప్రతి నిమిషం అంకితభావంతో ముందుకు సాగిన న్యాయవాదుల కృషి ఫలితమే ఈ చట్టం. ఈ బిల్ ఆమోదం ద్వారా న్యాయవాదుల గౌరవం మరింత పెరిగిందన్నారు. వారి భద్రతకు ఒక బలమైన హామీ లభించిందన్నారు. ఇది న్యాయవాదుల గౌరవానికి ఇచ్చిన సత్కారంగా వారు పేర్కొన్నారు. ఈ చట్టాన్ని ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీకి నర్సంపేట బార్ అసోసియేషన్ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బార్ నూతన అసోసియేషన్ అధ్యక్షుడు సిలువేరు కిరణ్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబటి రాజ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు తండా సారంగపాణి షేక్ రహిముద్దిన్, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షురాలు కొణిదల సాత్విక, బొడ్డుపల్లి అజయ్, నాగుల రమేష్, నారగొని రమేష్, చాగంటి సూరయ్య, పండగ శ్రీనివాస్, బొడ్డు కిరణ్, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**

మండలంలోని మాదన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా ముస్తాబై తోటి విద్యార్థులకు బోధన చేశారు. 10 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఒకరోజు బోధన చేశారు. ప్రధానోపాధ్యాయుడిగా రోహిత్, ఎంఈఓగా శివకుమార్ ఉపాధ్యాయులుగా అక్షర ఎం. అద్యశ్రీ, దివ్య,సన్నీ, తపస్యా, సాత్విక,తేజ, ఝాన్సీలు వివరించారు. పరిశీలకులుగా అమ్మదర్శ పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌గా మొగులూరి మమత, హెచ్ ఎంఎస్.కే.సర్దార్ ఉపాధ్యాయులు దారావత్ బిక్షం,మాలోతు సమ్మయ్య, జి.రజిత, ఎన్. బిక్షపతిలో వివరించారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**




పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో 2025-26 విద్యా సంవత్సరానికి అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్థశాస్త్ర విభాగంలో ఖాళీగా ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు, చరిత్ర విభాగంలో ఖాళీగా ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ పోస్ట్‌కు దరఖాస్తు చేసేందుకు పీజీలో ఓసి, బీసీలకు 55 , ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం మార్కులు ఉండాలని పి హెచ్ డి/ నెట్/ సెట్/ స్లెట్ వంటి అదనపు అర్హతలు ఉండి, బోధనానుభవం కలవారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత, ఆసక్తి కల అభ్యర్థులు తమ బయోడేటా ధ్రువపత్రాలతో కళాశాలలో 02-04-2026 సాయంత్రం వరకు సమర్పించాలని తెలిపారు.

## మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక చేయూత



**నర్సంపేట, మార్చి 31, ప్రభాతవార్త**

మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక చేయూతనందిస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు మహాలక్ష్మి సంబురాలు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అద్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథి గా హాజరై రెగ్యులర్‌గా బస్సులో ప్రయాణం చేసే మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతులతో సన్మానం చేసారు. మహాలక్ష్మి పథకం వల్ల నర్సంపేట డిపో నుండి 2కోట్ల 49లక్షల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేసి 106కోట్లు ఆదా చేసుకున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గణేష్ ఆర్డీవో ఉమారాని, మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మి రామానంద్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, మహిళా సమాఖ్య సభ్యులు, డిపో అధికారులు, డిపో ఉద్యగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్

భూపాలపల్లి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసి, సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న రాష్ట్ర మహిళా మణులను అభినందిస్తూ భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక వినూత్న పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, వారి స్వేచ్ఛాయుత ప్రయాణాలకు మరింత సౌలభ్యం కలిగిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్యా అవకాశాలను సులభంగా పొందగలుగుతున్నారని వివరించారు. మహిళలు పెద్ద ఎత్తున ఆర్టీసీ సేవలను వినియోగించడం వల్ల సంస్థకు కూడా ఆదాయం పెరిగిందని, ఇది ప్రభుత్వం మరియు ప్రజలకు రెండింటికీ లాభదాయకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. అనంతరం మహిళలకు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా ప్రయాణికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ఎస్ నాయకులు

చిట్యాల, మార్చి 31 ప్రభాతవార్త: మండల కేంద్ర శివారు వెంకట్రావుపల్లి (సి) కి చెందిన తూముల నరసింహ రాములు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతుడు నరసింహారాములు పార్థివ దేహానికి నివాళులు అర్పించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ యూత్ మండల అధ్యక్షులు, వార్డు సభ్యుడు తౌటం నవీన్, నాయకులు పొందాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, మేడిపల్లి శ్రీనివాస్, నేపాలి రాజేష్, మూసాపురి రవీందర్, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి

భూపాలపల్లి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త:



మొక్కజొన్న పంటను కనీసం మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం పత్తి పంటకు చీడపీడలు సోకడం వల్ల పంట రాకుండానే పత్తి చేనులు అర్థాంతరంగా తొలగించాల్సిన పరిస్థితి గత్యంతరం లేని పరిస్థితిలో ప్రతిపటలను తొలగించి రైతులు మక్క పంటలను సాగు చేశారని ప్రభుత్వం క్వింటాలుకు 2400 రూపాయలు ప్రకటించింది చాలామంది రైతులకు పంట చేతికి వచ్చి కల్లాలలో నిల్వ ఉన్నవి అకాల వర్షాలు, అడవి జంతువుల వల్ల పంట నష్టం జరుగుతుందని అధికారులు గ్రామాలలో మక్కా పంటను కొనుగోలు చేసి రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ఇప్పించి రైతులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో రైతులు రోడ్లు ఎక్కి నిరసన తెలిపే అవకాశం ఉందని ఈ సందర్భంగా మాట్లాడారు.

## బైక్ అతివేగం తో వ్యక్తి దుర్మరణం

భూపాలపల్లి రూరల్, మార్చి 31, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై గల మైసమ్మగుడి సమీపంలోని డివైడర్కు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సి ఆర్ నగర్ కు చెందిన పుదమి రాజు (43) అనే వ్యక్తి మంజు నగర్ కు వెళ్లి తిరిగి సీఆర్ నగర్ కు వెళ్తున్నాడు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనం అతివేగంతో అదుపుతప్పి డివైడర్కు ఢీకొంది. దీంతో తలకు, కాళ్లకు తీవ్ర గాయాలై రాజు అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించారు. కాగా, మృతుడికి భార్య ఉండగా.. ఇరువురు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది..



## బొగ్గు ఉత్పత్తిలో లక్ష్యాన్ని సాధించిన తాడిచర్ల బొగ్గు గని

మల్హర్ రావు, మార్చి 31, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టీఎస్ జెన్కో ఆధ్వర్యంలో ఏఎంఆర్ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గని 200526 సంవత్సరానికి గాను బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరినట్లు వైస్ ప్రెసిడెంట్లు ప్రభాకర్ రెడ్డి, కేవస్ఎన్ మూర్తిలు తెలిపారు. 25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని, 100 శాతం ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాన్ని విజయవంతంగా సాధించి ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పినట్లు వారు తెలిపారు. ఏఎంఆర్ కంపెనీ ఆధ్వర్యంలో బొగ్గు వెలికితీత పనులు చేపడుతున్న ఈ మైన్ లో 202526 సంవత్సరానికి గాను 2.5 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించినందుకు ఎమ్మార్ కంపెనీ ఎండి మహేష్ రెడ్డి కార్మికులను, అధికారులను, ఉద్యోగులను అభినందించినట్లు తెలిపారు. ఇదే సమన్వయంతో ముందుకు సాగాలని కోరినట్లు తెలిపారు. అలాగే ప్రమాదాల రహిత మైన్ గా బెస్ట్ సేఫ్టీ ప్రాక్టీస్ అవార్డుతో పాటు మైన్ ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించినట్లు వారు తెలిపారు. మరో మారు వైస్ ప్రెసిడెంట్లు ఓసిపిలో పనిచేస్తున్న కార్మికులు, అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.



## భావి భారత నిర్మాతలే ఉపాధ్యాయులు

### ఎం.ఈ. ఓ. కుమారస్వామి

మొగుళ్లపల్లి, మార్చి31 , ప్రభాత వార్త: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎం ఈ ఓ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని వేములపల్లి జెడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేసిన గుర్రం



రాజ్ దీప్ పదవీ విరమణ కార్యక్రమానికి ఎం ఈ ఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని వారి జీవితం ఆదర్శనీయమని పదవీ విరమణ తర్వాత కూడా వారి అనుభవం సమాజానికి అవసరమన్నారు. విధి నిర్వహణలో భాగంగా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేసిన రాజ్ దీప్ తోటి ఉపాధ్యాయుల, విద్యార్థుల మన్ననలు పొందారని తెలిపారు. విద్యార్థుల మేధా శక్తిని పెంచే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందన్నారు. రాజ్ దీప్ 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు, విద్యాభివృద్ధికి ఎన్నో సేవాలందించారని కొనియాడారు. ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయమైనదని ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని పాఠశాల ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, విద్యార్థులు పూలామాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచ్ అరెళ్ల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోచంపల్లి మమత, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, మార్చి 31 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన తూముల నరసింహ రాములు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. అనంతరం పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, యూత్ నాయకుడు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం కార్యదర్శిగా కటకం స్వప్న నరేష్

మల్హర్ రావు, మార్చి 31, ప్రభాతవార్త మండలంలోని వల్లెంకుంట గ్రామ ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్ ను తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ సంఘం కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం హైదరాబాద్ లో జరిగిన ఉప సర్పంచ్ ల ముఖ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల కార్తీక్ నియామకపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కటకం స్వప్న మాట్లాడుతూ తన



నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీను బాబు మరియు తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులకు ధన్యవాదములు తెలపడం జరిగింది.

# బరితెగించిన మద్యం షాపుల యాజమాన్యం

**-అధిక ధరలకు మద్యం అమ్మకాలు**

**-బెల్ట్‌షాపుల నిర్వహణపై సంబంధిత అధికారుల నిర్లక్ష్యం**

**-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవినాయక్**

బయ్యారం, మార్చి31, ప్రభాతవార్త:




బయ్యారం మండలంలో వైన్‌షాపుల యాజమాన్యం సిండికేట్‌గా ఏర్పడడంతో బెల్ట్‌షాపుల యాజమాన్యం ఇష్టా రీతిలో ఒక్కో క్వార్టర్, బీర్ బాటిళ్లకు రూ.30 నుండి 40వరకు అధనంగా వసూలు చేస్తున్నారని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవినాయక్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో మద్యం వ్యాపారులు అడ్డుఅదుపు లేకుండా అధిక ధరలకు పాల్పడుతూ సామాన్య ప్రజలను దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. బయ్యారం మండలంలో 250కి ఎపైగా బెల్టుషాపులను నిర్వహిస్తూ తెల్లవారుజామునే ఆటోలల్లో బే ఫికర్‌గా మద్యం సరఫరా చేస్తున్నారని, బెల్టుషాపుల వద్ద వైన్ షాప్ యాజమాన్యం 20అదనంగా తీసుకొని సరుకు పంపించగా బెల్ట్‌షాప్ నిర్వహకులు ప్రజల నుండి అదనంగా మరో రూ.20కలిపి మొత్తంగా రూ.40 వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. మండలంలో ఇంతా జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంటనే మద్యం వ్యాపారుల అక్రమ దోపిడిని అరికట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరేష్‌నాయక్, భూక్య లక్ష్మానాయక్, రూప్లానాయక్, శ్రావణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెంలో త్రాగునీటికి శాశ్వత పరిష్కారం

**-పంచాయతీలో రెండు బోర్లు ఏర్పాటు**

**-సర్పంచ్ లింగ్యానాయక్**

బయ్యారం, మార్చి31, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో కోయగూడెం గ్రామపంచాయతీ ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చేందుకు సర్పంచ్ లింగ్యానాయక్ గ్రామంలో నూతనంగా రెండు మంచినీటి బోర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్తబోర్ల ఏర్పాటుకు అధికారులతో మాట్లాడి నూతన బోర్ల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగ్యానాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలు అందించడం నా బాధ్యత అని ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీటి బోర్ల వలన మహిళలు, వృద్ధులు, రోజువారిగా నీటికోసం ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఎంతో ఊరట లభించిందని తెలిపారు. నీటి సమస్యను తీర్చడంతో గ్రామస్తులు సర్పంచ్ లింగ్యానాయక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గొంది రాంబాబు, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీనియారిటి ప్రతిపాదికన జనగణన డ్యూటీలు కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి31, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన గణన-2027 కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లకు సీనియారిటి ప్రాతిపాదికన విధులు కేటాయించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫేడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ కోరారు. మంగళవారం సంబంధిత వినతిపత్రాన్ని సంబంధిత అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల కేటాయింపులో గర్భిణీ స్త్రీలు, 100శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినాహాయించాలని కోరారు. జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, రామలింగారెడ్డి, కిష్టు, రమేష్ పాల్గొన్నారు.



## ఐఎఫ్‌టీయు జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కే మదార్**

బయ్యారం, మార్చి31, ప్రభాతవార్త:




బయ్యారం మండలంలో ఏప్రిల్ 5న జరిగే ఐఎఫ్‌టీయు మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కే మదార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కాచనపల్లి గ్రామంలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా కార్మిక చట్టాలను సవరించారని, 29కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్‌లుగా మార్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేకూర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కన్నంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, ఆదినారాయణ, కోటేష్, పద్మ, రాజు, మనోజ్‌బాబు, చందు, వెంకటేష్, లక్ష్మిపతి, శివతేజ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తితండాలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

గార్ల, మార్చి31, ప్రభాతవార్త:

మండలంలోని ముత్తితండాలో గతంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫారం కలిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ కోరారు. మంగళవారం ఏఈకి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పనిచేయని పోల్స్ స్థానంలో నూతన పోల్స్ వేయాలని, త్రీపేస్ విద్యుత్ వైర్లు గ్రామ పార్కు నుండి ట్రాన్స్‌ఫారం వరకు కిందకు వేలాడి ప్రమాద కరంగా ఉన్నాయని వాటికి అదనంగా పోల్స్ ఏర్పాటు చేయాలని, గతంలో అనేక సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ధర్నా నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట వీరన్న, రాజేష్, కిషన్ తదితరులు ఉన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సేఫ్ విలేజ్.. స్మార్ట్ విలేజ్ లక్ష్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు

**-కొత్తపేట గ్రామ భద్రతకు పెద్దపీట**

**-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్**

బయ్యారం, మార్చి31, ప్రభాతవార్త:



ప్రజల భద్రత, గ్రామ అభివృద్ధి, నేర నియంత్రణ లక్ష్యంగా బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ తెలిపారు. మంగళవారం సీఐ రవీందర్‌తో కలసి జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేసి సీసీ కెమెరాల ప్రారంభోత్స వానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, అనుమానాస్పద కదలికలపై నిఘా, రాత్రి వేళల్లో భద్రతా వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామాభివృద్ధి కేవలం రోడ్లు, లైట్లు, కాలువలకే పరిమితం కాకుండా ప్రజల ప్రాణ, ఆస్తులకు భద్రత కల్పించడం ప్రజాప్రతినిధుల బాధ్యతే అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామస్థాయికి తీసుకవచ్చి సేఫ్ విలేజ్, స్మార్ట్ విలేజ్ లక్ష్యంగా ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పికి వివరించారు.

## హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా వెంకట్‌యాదవ్

చిన్నగూడూరు, మార్చి31, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యునిగా చలకాని వెంకట్ యాదవ్ ఎన్నిక కావడంతో మంగళవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు చిత్తారి సోమన్న వెంకట్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజల గొంతుక వెంకట్ యాదవ్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని చిత్తారి సోమన్న ఆకాంక్షించారు.

## పెద్దకిష్టాపురంలో సీసీ కెమెరాల ఏర్పాటు

గార్ల, మార్చి31, ప్రభాతవార్త:

మండలంలోని పెద్దకిష్టాపురంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గంగావత్ రాంసింగ్‌నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ ప్రజల భద్రత కోసం పది కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కృషిచేస్తున్న సర్పంచ్ రాంసింగ్‌నాయక్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# నల్లా పన్ను వసూలు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

**బీజేపీ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు దుంపల సందీప్**

ఇనుగుర్తి, మార్చి 31, ప్రభాతవార్త: ఇనుగుర్తి గ్రామ పంచాయతీతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏప్రిల్ 1 నుంచి నల్లా పన్ను (నీటి పన్ను) వసూలు చేయాలన్న అధికారుల నిర్ణయాన్ని భారతీయ జనతా పార్టీ ఇనుగుర్తి మండల శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, సామాన్య ప్రజలపై భారం మోపే ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని మండల అధ్యక్షుడు దుంపల సందీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ మండల కమిటీ తరఫున మంగళవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో పార్థసారథి కి నల్లా పన్నుల వలీవు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం సందీప్ మాట్లాడుతూ.. గతంలో గ్రామాల్లో జీరో వాటర్



ట్యాక్స్ (సున్నా నీటి పన్ను) విధానం అమలులో ఉండగా, ఇప్పుడు అకస్మాత్తుగా గ్రామ సభల్లో ఎజెండా తీర్మానం అనంతరం సాధారణ సమావేశాలు నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేయడాన్ని తప్పు పట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీతో కలిసి ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు సైతం ఈ నిర్ణయాన్ని సమర్థించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఉన్న దోస్తీని ప్రజలు గమనించి రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ప్రస్తుతం నడుస్తున్న విధానాన్ని పక్కనపెట్టి ప్రతి ఇంటిపై నెలకు రూ. 50 చొప్పున అదనపు భారం వేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రజల ముక్కుపిండి పన్నులు వసూలు చేయడం కాకుండా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిధులు సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మండల పరిధిలో ఎక్కడా నల్లా పన్నులు వసూలు చేయకుండా అధికారులు, పాలకవర్గం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పోలెపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు వల్లంల రాజేందర్, గోనె శ్రీను, సీనియర్ నాయకులు గాయపు సురేందర్ రెడ్డి, భోగ అనిల్, ఎస్టీ మోర్చా నాయకుడు సపావట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఎంపికైన భూక్య సంగీత

నర్సింహులపేట, మార్చి 31 ప్రభాతవార్త:



భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింహులపేట మండలం గ్యామతండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా సంగీత ఎంపికైనట్లు సోమవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ప్రకటించిన జాబితాలో తన పేరును ఖరారు చేసి బాధ్యతలు అప్పజెప్పినట్లు భూక్య సంగీత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన పేరును ప్రతిపాదించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రోడ్డు మరమ్మత్తులు పూర్తికాక ప్రమాదాలు

**ద్విచక్ర వాహనాలు జారిపడి పలువురికి తీవ్ర గాయాలు**

తొర్రూరు మార్చి 31 ప్రభాతవార్త: వరంగల్– ఖమ్మం జాతీయ రహదారి మృత్యుదారిగా మారుతున్నా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులు స్పందించడంలేదు. దానినిర్వహణ అధ్వానంగా మారుతున్న పట్టించుకునే అధికారులు లేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు రోడ్డు మరమ్మత్తులో భాగంగా ఇటీవల వెలికట్ట గ్రామ శివారులో మూడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనుల నిర్వహణలో భాగంగా రోడ్ మిల్లింగ్ పేరిట పై పొరను తొలగించారు. సాధారణంగా హైవేలపై రోడ్డు ఎత్తు పెరగకుండా చూడటానికి లేదా పాత బీటీ పొర దెబ్బతిన్నప్పుడు కొత్తది వేయడానికి ముందు ఈ ప్రక్రియను చేపడతారు. లేయర్ తొలగించినప్పటికీ పది రోజులుగా తిరిగి కొత్తవి వేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెలికట్ట శివారు దాబా సమీపంలోని ఇటుకల బట్టి ఎదురుగా జాతీయ రహదారి లేయర్ తొలగించడంతో ఎగుడు దిగుడుగా ఉండి వాహనదారులు గాయాల పాలవుతున్నారు, ఇప్పటికీ సుమారు 40 మంది వరకు గాయాల పాలయ్యారు. సుమారు పదిమంది ప్రాణాపాయ స్థితికి వెళ్లారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ . వేలల్లో సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఐదేళ్లకోసారి కొత్త లేయర్ వేయాల్సి ఉన్నాఅధికారులు, నిర్మాణసంస్థ యజమానులు పనులుచేయకపోవడంతో. గుంతలు పడినప్పుడు మరమ్మతులుచేసి వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నారు రహదారి అధ్వాన పరిస్థితులకు వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం తోడవడంతో పలువురి ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నాయి. జాతీయ రహదారి కావడంతో భారీ నుంచి అతి భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ జాతీయ రహదారి వెంట కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ లేయర్ తొలగింపు వల్ల ఏమరపాటుగా డ్రైవింగ్ చేసే ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. స్థానికుడు పడిదల మధుకర్ రావు మాట్లాడుతూ...జాతీయ రహదారి పై లేయర్ తొలగింపుతో వాహనదారుల ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. వ్యక్తిగత పనుల నిమిత్తం తొర్రూరుకు వచ్చే వాహనదారులు కిందపడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. కావున వెంటనే ఎన్ హెచ్ అధికారులు స్పందించి పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రమాదాలు నివారించాలని కోరారు.



## వైద్య వృత్తిలో నర్సుల పాత్ర కీలకం

తొర్రూరు మార్చి 31 ప్రభాతవార్త



నర్సింగ్ వృత్తి నిష్కల్మషమైన మనసుకు, నిస్వార్థమైన సేవలకు ప్రతీక అని డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మిద్దె పాక హేమలత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, ఇతర వైద్య సిబ్బంది హేమలతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో నర్సుల కొరత తీవ్రంగా ఉందన్నారు. నర్సులు బాధ్యతగా, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేస్తూ రోగులకు సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తిలో నర్సుల పాత్ర చాలా కీలకమని చెప్పారు. రోగుల సంరక్షణ, భద్రతను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మానవీకరించడంలో నర్సులు కీలకపాత్ర పోషిస్తారన్నారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలత వృత్తికి హుందాతనాన్ని, గౌరవాన్ని తీసుకువచ్చేలా విధులు నిర్వహించిందని కొనియాడారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మితో మహిళలకు 10 వేలకోట్ల ప్రయోజనం

తొర్రూరు మార్చి 31 ప్రభాతవార్త




ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ప్రయోజనం పొందారని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీల ఆదాపై డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మహాకాళి బుచ్చయ్యతో కలిసి డీఎం మాట్లాడుతూ .... మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల మహిళలకు రూ.10 వేల కోట్ల విలువైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం తెలంగాణలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని (మహాలక్ష్మి) ప్రారంభించిందన్నారు. దీనిద్వారా కుటుంబాల బంధుత్వాలు పెరిగాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఈ పథకం రెండేన్నరేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుని మహిళా సాధికారతకు దోహదపడుతోందన్నారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ విజయవంతంగా కొనసాగిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలందరూ ఎంతో సంతోషంగా.. ఎంతో ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారన్నారు. ఎస్ టి ఐ రజిత రెడ్డి, ఎస్ఎం మల్లికార్జున్, ఏడీసిలు ప్రయాణికులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఒద్దిరాజు రాంచందర్ రావు

ఇనుగుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు ఒద్దిరాజు రాంచందర్ రావు నియమితులయ్యారు. సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ప్రకటించిన నూతన కార్యవర్గ జాబితాలో ఆయనకు ఈ కీలక బాధ్యతలు దక్కాయి. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన రాంచందర్ రావు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్ఠానం తాజాగా రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుకు, రాష్ట్ర నాయకత్వానికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కేలా, క్షేత్ర స్థాయిలో బీజేపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. దేశంలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయంటే అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వ చలవేనని రాంచందర్ రావు కొనియాడారు. ప్రపంచ దేశాలతో సత్సంబంధాలు నెరపుతూ.. అన్ని దేశాలకు ఆదర్శంగా నిలిచి మన భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజలు అధికారులు పాలకవర్గం సహకారంతో మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**సర్పంచ్ యాకయ్య**

నరసింహుల పేట మార్చి 31 ప్రభాతవార్త



ప్రజలు అధికారులు పాలకవర్గం సహకారంతో మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో గడి బజార్ లోని వివిధ పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి సమస్యను ఎప్పటికప్పుడు గుర్తించి గుర్తించిన సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు కారోబార్ రమేష్ సిబ్బంది నరేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారి పై రైతుల ఆందోళన

**గంగారం మర్చి 31ప్రభాతవార్త**

గంగారం మండలం లోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన కొందరు వ్యాపారాస్తులు రైతులకు యూరియా, పురుగు మందులకు అధిక రేట్లు విధిస్తూ, మీము పండించిన పంటకు సదరు వ్యాపారి 2400,వందలకు సొసైటీ లో అమ్మి రైతుకు తక్కువ ధర కట్టిస్తూ అధిక వడ్డీలు వసులు చేస్తూన్న వ్యాపారస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మామిడిగూడెం లో రైతులు రోడ్డు పై ఆందోళన చేసారు,మండల కేంద్రంలో తుడుదెబ్బ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మండల అధ్యక్షులు గొంది వినయ్ మాట్లాడుతూ,పెట్టుబడి దారులు దోపిడీ వ్యవస్తాను అరికట్టాలి అంటే అధికారులు సదురు వ్యాపారస్థుల పై కఠిన చర్యలు తీసుకొవాలని ఆయన అన్నారు

## వారంతపు సొంత వేలం మూడోసారి వాయిదా

**పరకాల మార్చి 31 (ప్రభాత వార్త )**



పరకాల పశువుల గొర్రె మేకల సంత వేలం మూడవసారి వాయిదా పడింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ అంజయ్య అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. దీంట్లో నలుగురు గుత్తేదారులు పాల్గొన్నారు. ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో అధికారులు వేలంపాటను వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పశువుల,గొర్రె,మేకల సంత సరేనా రేటు రానందున తిరిగి ఈనెల 3 శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు

## భాగ్యలక్ష్మి ఉపాధ్యాయురాలి పదవి విరమణ

**భీమదేవరపల్లి: మార్చి31(ప్రభాత వార్త)**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గట్ల నర్సింగాపూర్ లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ గా పనిచేస్తున్న అవధానుల భాగ్యలక్ష్మి శ్రీ మంగళవారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,బోధనేతర సిబ్బంది భాగ్యలక్ష్మి శ్రీని ఘనంగా పూలదండలు, శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు భాగ్యలక్ష్మి శ్రీ సేవలను, విద్యార్థుల పట్ల వారు చూపే శ్రద్ధను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత విద్యార్థులు బ్యాండ్ మేళాతో వారికి ఘనంగా వీడ్కోలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, బి. అశోక్ కుమార్, ఏ స్రవంతి. షహన, ఎం.విజయ్ కుమార్,బి. ఉమా,పి. లక్ష్మణ్, ఎం నవీన్ కుమార్, స్వర్ణ కుమారి, స్వర్ణలత, బి .కవిత వి.నాగరాజు, నోముల శ్రీనివాస్, ఉప్పుల సంపత్ కుమార్, మోనిక, కె .నాగరాజు, కావేరి ఉపాధ్యాయులు విజయలక్ష్మి శ్రీ, రాధిక, లలిత, అనిత, రూప, సంధ్యారాణి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## లారీ ఢీ వ్యక్తి మృతి దామెర

**మార్చి 31,ప్రభాత వార్త**



దామెర లోని డిస్నీల్యాండ్ స్కూల్ సమీపంలో లారీ డ్రైవర్ అవిశెట్టి శ్రీశైలం తండ్రి నరసింహా, వయస్సు: 26 గొల్లపెల్లి గ్రామం, వొలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా అను లారీ డ్రైవర్ రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ నుండి లారీ నడుపుకుంటూ ఏటూరు నాగారం ఇసుక లోడ్ కు వెళ్తున్న క్రమంలో తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో దామెర క్రాస్ రోడ్, డిస్నీలాండ్ స్కూల్ కు సమీపంలో కి రాగా అట్టి లారీ ముందు వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ టిప్పర్ ను అకస్మాత్తుగా జాతీయ రహదారి మధ్యలో ఆపగా ఇసుక లారీ డ్రైవర్ లారీని అదుపు చేయలేక టిప్పర్ వెనుక భాగంలో ఢీకొట్టగా ఇసుక లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సమయంలో అటుగా వెళ్తున్న వేరే లారీ డ్రైవర్లు 108 అంబులెన్స్ లో అతన్ని ఎం జి ఎం హాస్పిటల్ లో చేర్పించగా సదరు లారీ డ్రైవర్ అవిశెట్టి శ్రీశైలం తీవ్ర రక్త గాయాలతో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 8.00 గంటలకు చనిపోయినాడు. అతని మామ బాతుక జంగయ్య ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ వోన్నాల రామకృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జె ఎస్ ఆర్ నియామకం

**భీమదేవరపల్లి: మార్చి31(ప్రభాత వార్త)**



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ నాయక ులు,సామాజిక కార్యకర్త జన్నపురెడ్డి రెడ్డి సురేందర్ రెడ్డి కీలక బాధ్యతలు వరించాయి. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తిస్తూ,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు , అధిష్టానం ఆయనను మరొక సారి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించింది.ఈ సందర్భంగా రెళీళి గారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మరియు కేంద్ర పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.జెఎస్ఆర్ నియామకం పట్ల నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా వేసవిలో మంచినీటి సరఫరా వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన సురేందర్ రెడ్డి ఈ పదవి దక్కడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాలక్ష్మి పథకం తో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పరకాల మార్చి 31 (ప్రభాత వార్త )**



మహాలక్ష్మి శ్రీ పథకం తో మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ లభించిందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం మహాలక్ష్మి శ్రీ పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా 10వేల కోట్లు ఆదా అయిన సందర్భంగా పరకాల బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి శ్రీ ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించిందన్నారు.మహాలక్ష్మి శ్రీ పథకం (ఉచిత బస్సు ప్రయాణం) ను 09 డిసెంబర్ 2023 న ప్రారంభించామని, 29 మార్చి 2026 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 290.27 కోట్ల మహిళలు ప్రయాణించారని రూ 10012.15 కోట్ల ఆదా చేసుకున్నారని తెలిపారు. అలాగే పరకాల బస్ డిపో నుండి 2.10 కోట్ల మహిళలు ప్రయాణం చేశారని 84 కోట్ల.61 లక్షలు ఆదా చేసుకున్నారని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్టీసీ బస్సులకు యజమానులుగా మారారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని, ప్రతి కుటుంబ ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ప్రతి కుటుంబానికి కొంత ఆర్థికపరమైన వెలుసులుబాటు కలుగుతుందని అన్నారు. పరకాల డిపోకు 2023 డిసెంబర్ నాటికి 41 నూతన బస్సులు మంజూరైనాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదర్శంగా పక్క రాష్ట్రాలు కూడా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నారని తెలిపారు.త్వరలోనే పరకాల డిపోకు ఎలక్ట్రికల్ బస్సులు రాబోతున్నాయని, చార్జింగ్ స్టేషన్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ ప్రయాణికులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.




## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**గంగారం మర్చి 31,ప్రభాతవార్త**

మండలం లోని జంగాలపల్లి గ్రామానికి చెందిన దంచనల రమేష్ కు మంజూరైన సిఎంఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును మంగళవారం సర్పంచ్ బానోత్ తార అందజేశారు,మంత్రి సీతక్క చోరువతో రమేష్ కు 25000లు మంజూరు అయ్యాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## యాకాంతంగౌడ్ కు సన్మానం



**కేసముద్రం, మార్చి 31, ప్రభాతవార్త**

కేసముద్రంకు చెందిన శ్రీ వివేకవర్ధని పాఠశాల కరస్పాండెంట్, విద్యావేత్త చిర్ర యాకాంతంగౌడ్ ను అక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు మాట్లాడుతూ కష్టపడి చదివి విద్యా సంస్థను ఏర్పరిచి 23 యేళ్లుగా వందల మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఆదర్శప్రాయంగా నిలిచిన యాకాంతంగౌడ్ సేవలు చాలా గొప్పవని అభినందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కూడా ఆయన తన వంతు సాయం అందించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ మైసయ్య, డాక్టర్ రమేష్ నాయక్, ప్రవీణ్ కుమార్,మంజుల, సలీం ,రాజు , యాదగిరి, రవి, రమాదేవి మున్నీ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఆర్థికసాయం

**కేసముద్రం, మార్చి 31, ప్రభాతవా**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన సింగారపు సురేందర్ అనారోగ్యంతో మృతి చెందగా అతని భాఢ్యేలర్ సింగారపు శారద కురేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో ఉమ్మడి కేసముద్రం మండలం రేషన్ డీలర్లు రూ.20500ల ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె మహమ్మదలీ, సట్ల రజిత, శ్రీనివాస్, పి వెంకట్రావు, గంధసిరి వెంకన్న, మంద శ్రీనివాస్ పాల్గొన్నారు

# సాదాసీదాగా బడ్జెట్ సమావేశం

**-వార్డు కౌన్సిలర్‌లు అభివృద్ధిపై దృష్టిసారించాలి**

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**



**మహబూబాబాద్ టౌన్, మార్చి31, ప్రభాతవార్త:**

మున్సిపాలిటిల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటి సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం–2019పై అధికారులు, వార్డు కౌన్సిలర్లు అవగాహన కలిగి ఉండాలన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని రోడ్ల మరామత్తుకు ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా, వీది దీపాల నిర్వహణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషిచేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు వార్డుల్లో పర్యటిస్తూ తొలగింపు, డ్రైనేజిలను శుభ్రపరుచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపాలిటి 2026–27ఆర్థిక సంవత్సరానికి సంబందించి రూ.92కోట్ల 68లక్షల 69వేల ఆదాయం కాగా వ్యయం రూ.92కోట్ల 66లోల 70వేల బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా మిగులు బడ్జెట్ ఒక కోటి 99లక్షలుగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్య, డిఈ ఉపేందర్, మేనేజర్ శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాగా మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌లు గైర్హాజరైయ్యారు.

## గ్రామసభలు పెద్దఎత్తున నిర్వహించాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటి సీఎం**

**మహబూబాబాద్ టౌన్, మార్చి31, ప్రభాతవార్త:**



గ్రామాల్లో గ్రామసభలను పెద్దఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ జూన్ 2నుండి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుండి నిర్వహించే గ్రామ సభలు రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చదివి వినిపించాలన్నారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాద్యమైనంత వరకు గ్రామ సభలో చదివి వినిపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం సమయంలో అల్పహారంలో మూడు రోజుల పాటు గ్లాస్‌పాలు, మూడు రోజుల పాటు రాగిజావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్దఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకొని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## రిటైర్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**-రేవా జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ**

**మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి31, ప్రభాతవార్త:**



పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని రిటైర్‌మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సంబందిత వినతిపత్రాన్ని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొకు అందజేశారు. అనంతరం ఆయన గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, కిషన్‌నాయక్‌లతో కలసి మాట్లాడుతూ మార్చి 2024నుండి ఫిబ్రవరి 2026వరకు రిటైర్డ్ అయిన పెన్షనర్ల బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేపట్టినా చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. యేగోశ్వర్‌రావు, మురళీధరస్వామి, నాగయ్య, ఈశ్వర్‌కుమార్, వెంకటరెడ్డి, మహేందర్, పద్మావతి, ఉమాదేవి, పద్మ, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, గోవర్ధన్, మోహన్‌రావు, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీలు యూనిఫామ్ లేని సైనికులు

**- కేయూ ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్**

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :**



ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీ అంటేనే యూనిఫామ్ లేని సైనికులని కాకతీయ యూనివర్సిటీ ఈసీ మెంబర్ చిర్ర రాజుగౌడ్ అన్నారు. హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదర్ తెరిసా, స్వామి వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యసనాల బారినపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక, నాగారం గ్రామ సర్పంచ్ లావణ్యసంతోష్, గ్రామకార్యదర్శి ప్రశాంతి, వార్డ్ మెంబర్ శ్రీవిద్య, కేయూ బయోటెక్నాలజీ విభాగం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటరీస్ 50మంది విద్యార్థులు ఈ గ్రామంలో 7 రోజులు వివిధ సేవా కార్యక్రమాలు చేయడం కోసం నాగరం గ్రామాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు.

## దూరవిద్య ఉద్యోగి కుమారస్వామి కి సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన ఓరుగంటి కుమారస్వామి ని సన్మానించారు. ఈ సందర్భంగా దూరవిద్య సంచాలకులు ఆచార్య సురేష్‌లాల్ మాట్లాడుతూ సంస్థఅభివృద్ధికి నిబద్ధతతో విధులు నిర్వహించి సహచరులు, విద్యార్థుల అభిమానాన్ని పొందారని ఆచార్య బి.సురేష్ లాల్ తెలిపారు. ఆచార్య జి. సమ్మయ్య మాట్లాడుతూ కుమారస్వామి ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి, 1990లో క్లాస్ ఫోర్త్ ఉద్యోగిగా దూరవిద్యలో చేరి జూనియర్ అసిస్టెంట్‌గా పదవి విరమణ పొందుతున్నారన్నారు. పదవీవిరమణ అనంతరం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం కుమారస్వామిని దూరవిద్య కేంద్రం ఉద్యోగులు సన్మానించారు.



## మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మానుకోటలో ఏర్పాటు చేయాలి

**-టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

**మహబూబాబాద్ టౌన్, మార్చి31, ప్రభాతవార్త:**

భారతదేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని మహబూబాబాద్‌లో ఏర్పాటు చేయాలని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కోరారు. మంగళవారం సబందిత వినతిపత్రాన్ని మున్సిపల్ చైర్మన్‌కు జ్యోతికి అందజేశారు. అనంతరం వెంకట్‌నాయక్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ మరణించి 35సంవత్సరాలు గడిచిపోయాయని జిల్లాలోని పలు గ్రామాల్లో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మహానీయుని విగ్రహాన్ని ప్రతిష్టించలేకపోయామని అన్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా మున్సిపాలిటి కార్యవర్గం ద్వారా అనుమతి ఇప్పిస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని, అన్ని వార్డుల కౌన్సిలర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఒబిసి సెల్ అధ్యక్షుడు వీరభద్రం, ఎం.డి హరుణ్, శంకర్‌నాయక్, లక్ష్మినారాయణ, వార్డు కౌన్సిలర్లు కాటా భాస్కర్, బోడ రవినాయక్, నాయకులు గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని డిగ్రీ వరకు విస్తరించాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :**



ప్రభుత్వ విద్యాసంస్థలలో హాజరు శాతాన్ని పెంచడానికి పేద విద్యార్థుల పౌష్టికాహార స్థాయిని పెంచటానికి ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని డిగ్రీ వరకు విస్తరించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు లేఖ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకి కూడా వర్తింపజేయాలని ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నాం కానీ మధ్యాహ్న భోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 149 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కూడా విస్తరించటం వలన మరింత ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఉన్న 90 శాతం డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు తక్కువగా ఉండటమే కాదు విద్యార్థులు హాజరుశాతం కూడా తక్కువగా ఉంటుంది కాబట్టి డిగ్రీ కళాశాలలో కూడా హాజరు శాతాన్ని పెంచటానికి మధ్యాహ్న భోజన పథకాన్ని డిగ్రీ కళాశాలలకి కూడా విస్తరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 89వేల సీట్లు అందుబాటులో ఉంటే ఈ విద్యా సంవత్సరంలో కేవలం 27వేల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందారు. విద్యాశాఖ మంత్రిగా ఈ ప్రతిపాదనపై సాధ్యసాధ్యులను అవసరాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కేయూ మహిళల ఖో ఖో జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 31 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల ఖోఖో జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని దవనగరి యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.



## పరిపాలన అధికారిగా మురళీధర్ రావు సేవలు అనన్యసామాన్యం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఘనంగా ఏఓ మురళీధర్ రావు పదవీ విరమణ వేడుక..**

**అంకితభావంతో పనిచేసే అధికారులే వ్యవస్థకు గర్వకారణం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి (ఏఓ) పదవికి ఆర్. మురళీధర్ రావు తన పనితీరుతో వన్నె తెచ్చారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో మురళీధర్ రావు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మురళీధర్ రావు అత్యంత నిబద్ధత, బాధ్యత గల అధికారి అని ప్రశంసించారు. రెవెన్యూ శాఖలో 30 ఏళ్ల పాటు ఆయన అందించిన సేవలు అభినందనీయమని, తోటి ఉద్యోగులకు ఆయన ఒక ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా ఉంటూ, కార్యాలయ పనితీరులో పారదర్శకత తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కలెక్టర్ గుర్తు చేశారు. ఇలాంటి అంకితభావం కలిగిన అధికారుల వల్లే పరిపాలన వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం మురళీధర్ రావు దంపతులను కలెక్టర్ మరియు ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టీజీఓ కార్యదర్శి సునీల్ కుమార్, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకరయ్య, వివిధ జిల్లాల అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని మురళీధర్ రావుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమగ్ర అవగాహనే విపత్తుల నుంచి రక్షణ..

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సమగ్ర అవగాహన ద్వారా మాత్రమే ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రజలు తమను తాము కాపాడుకోగలరని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం గణపురం మండలంలోని గన్పూర్ రిజర్వాయర్ లో ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో వరదలు, నీట మునిగితే ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై నిర్వహించిన డెమో కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది వరదలు వంటి విపత్తులు, ప్రజలు ఏదేని ప్రమాదం వల్ల నీటిలో మునగడం చిక్కుకుపోవడం వంటి ప్రమాదాల నుంచి ఎలా కాపాడుకోవాలో డెమో ప్రదర్శించారు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు వంటి విపత్కర సమయాల్లో ఎలా రక్షి ంచుకోవాలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశ్యంతో డెమో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అవగాహన కలిగి ఉండటం ద్వారా మాత్రమే మనతో. పాటు ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చునని తెలిపారు. వరదల సమయంలో రక్షణ చర్యలను బలోపేతం చేయడానికి స్విమ్మింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. గతంలో మోరంచపల్లి వాగు ప్రవాహం కారణంగా ప్రజలు, పశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను గుర్తుచేస్తూ, అలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలో ఈ డెమో ద్వారా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సమగ్ర అవగాహన కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని ఆయన అభినందించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ దామోదర సింగ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీఓ భాస్కర్, సర్పంచ్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీలు సహకరించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి బూత్ స్థాయి అధికారి ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంగం ఎస్ ఐ ఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక భాగమని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని కూడా ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు..

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పోలీస్ శాఖలో 36 ఏళ్ల పాటు నిరుపమానమైన సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న హెడ్ కానిస్టేబుల్ గంట వెంకట్ రెడ్డికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం భూపాలపల్లి హెడ్క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన, మంగళవారం నాడు తన సుదీర్ఘ సర్వీసును పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ వెంకట్ రెడ్డిని పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ.. మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో వెంకట్ రెడ్డి చూపిన నిబద్ధత, క్రమశిక్షణ తోటి సిబ్బందికి ఆదర్శప్రాయమని కొనియాడారు. కష్టకాలంలో కూడా విధి నిర్వహణలో ఆయన చూపిన చొరవ అభినందనీయమన్నారు. రిటైర్మెంట్ తర్వాత వెంకట్ రెడ్డి గతమ కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షి ంచారు. కార్యక్రమం చివరలో సహచర సిబ్బంది వెంకట్ రెడ్డి గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగంతో వీడ్కోలు పలికారు. ఈ వీడ్కోలు సభలో అడ్మిన్ ఆర్.ఐ రత్నం, ఎం.టి.ఓ ఆర్.ఐ పూర్ణచందర్, పోలీస్ సిబ్బంది మరియు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ మరియు మిస్సింగ్ కేసుల పురోగతిని ఆయన క్షుణ్ణంగా సమీక్షి ంచారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులోనూ నాణ్యమైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అత్యాచార మరియు పోక్సో కేసులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి, నిందితులకు శిక్ష పడేలా కోర్టులో చార్జిషీట్లు దాఖలు చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టుల కోసం వేచి చూస్తున్న కేసులను త్వరితగతిన కొలిక్కి తీసుకురావాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు విజిబుల్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలని, ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిరక్ష్యం వహించే సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలకు పోలీసుల పట్ల నమ్మకం కలిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, వివిధ సర్కిళ్ల సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత.

చిన్నగూడూర్, ప్రభాత వార్త, మార్చి 31

.చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గంగాధరి కొమురయ్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న 199596 పదవ తరగతి మిత్రులు కొమురయ్య కుటుంబానికి గాడిపల్లి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో 17,500 రూపాయలను వారి కుటుంబానికి మిత్రులందరు కలిసి అందించారు. నగేష్, రవీందర్, సోమన్న, రాజిరెడ్డి, సంపత్, యాకన్న, కాశీం, ఇస్మాయిల్, నరసయ్య, అశోక్, యాకూబ్, విజయ్ కుమార్, జగదీష్, రమేష్, బ్రహ్మం, శివయ్య, మన్సూర్, శ్రీను, లింగయ్య, కరుణాకర్, లింగయ్య, హైమావతి, రమేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎ ఐ ఎఫ్ డి వై ఆధ్వర్యం లో సమావేశం

వరంగల్ సిటి మార్చి31 ప్రభాతవార్త

వరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్ లో అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి వై ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యుడు పరుమల్ల గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ ఎఫ్ డి వై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువతను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్రాల బడ్జెట్లో యువతను నీరుగార్చే విధంగా బడ్జెట్ ను కేటాయించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతున్నారని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య, యువజన అభ్యున్నతికి పోరాడాలని యువతీ యువకులందరిని కలుపుకొని మరింత ముందుకు సాగాలని వారు అన్నారు. అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి వై 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా పరమల్ల గోవర్ధన్ రాజు, మందరవి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు జక్కా అశోక్, సంగతి కిరణ్, బోద కమలాకర్ తో పాటు పలువురు ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.